TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 145 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 9 జూన్ 2026 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

# చర్చకు సిద్ధమా!

- హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు కట్టి పేద ప్రజలకు ఇస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి
- దేశంలోని ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయి
- నివాస అనుకూల నగరం హైదరాబాద్
- పాలనా సమన్వయం కోసమే జీహెచ్‌ఎంసీని 3 కార్పొరేషన్లుగా ఏర్పాటు చేశామన్న సీఎం రేవంత్ రెడ్డి
- బీజేపీ ఎంపీలు తెలంగాణకు ఏం తెచ్చారు
- మోదీ ఏం చేశారో? నేనేం చేశానో చర్చకు సిద్ధం: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్:

ఔటర్ రింగు రోడ్డు లోపలి 1.34 కోట్ల మందికి మౌలిక వసతుల కల్పన, ఇతర అంశాల్లో పాలనా సమన్వయం కోసమే మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సైబరాబాద్‌లో రూ. 1,674.74 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు 6 నెలల ముందు రాజకీయాలు మాట్లాడుకుందామని, ఈ రెండేళ్లు కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. సైబరాబాద్‌లో అనేక ఐటీ కంపెనీలు ఉన్నాయని, దేశ ఐటీ ఎగుమతుల్లో 16.77 శాతం హైదరాబాద్ నుంచే వెళ్తున్నాయని చెప్పారు. "దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయి. ఈ ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. - మిగతా3లో



## తెలంగాణను తాకిన నైరుతి రుతుపవనాలు

- జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశం
- కేరళ, తమిళనాడు, కర్ణాటకలో పూర్తిగా విస్తరించిన నైరుతి పవనాలు
- ఏపీ, మహారాష్ట్రలో 30 శాతం విస్తరించిన నైరుతి రుతుపవనాలు
- జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్

తెలంగాణ రైతాంగానికి చల్లని కబురు అందింది. నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లాలోకి ప్రవేశించాయి. ఇప్పటికే బంగాళాఖాతం, కేరళ, తమిళనాడు, కర్ణాటకలో నైరుతి పవనాలు పూర్తిగా విస్తరించగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో 30 శాతం విస్తరించాయి. ఒకటి రెండు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. ఈసారి కేరళ తీరాన్ని నాలుగు రోజులు ఆలస్యంగా తాకిన తెలంగాణలోకి మాత్రం సకాలంలో ప్రవేశించాయి. నైరుతి - మిగతా3లో



## జూలైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

- కేంద్రమంత్రి పీయూష్ గోయెల్
- గత కొన్ని వారాలుగా ఇరుదేశాల ఉన్నతాధికారుల మధ్య చర్చలు ఊపందుకున్నాయి
- అందరూ ఊహించిన దానికంటే ముందే ఒక మంచి నిర్ణయం వెలువడే అవకాశం ఉంది
- ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లు ఇంకా ఎదురవుతూనే ఉన్నాయి

## సంక్షోభం వల్లే ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యమైంది

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి
- ఇటీవలే పెరిగిన గృహ వినియోగ వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధర
- ఈ పెంపుపై కేంద్ర ప్రభుత్వం కూడా బాధపడుతోందన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి





## 'ఐక్యతతో డీలిమిటేషన్ బిల్లును ఓడించాం

- ఇకపై అదే పోరాటాన్ని కొనసాగించాలి'
- ఇండియా కూటమి మీటింగ్‌లో ఖర్గే
- ఇండి కూటమి సమావేశం
- ప్రారంభోన్యాసం ఖర్గే కీలక వ్యాఖ్యలు
- కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు


## మృగశిరకార్తె చేపలకు భారీ డిమాండ్



- 200 శాతం పెరిగిన ధరలు
- అయినా జోరుగా కొనుగోళ్లు
- పలు జిల్లాల మార్కెట్లలో కిక్కిరిసిన జనం
- గోదావరిఖనిలో చేపల విక్రయాలతో సందడి వాతావరణం
- రేట్లు పెరిగినా కొనుగోలు చేస్తున్న ప్రజలు
- ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కొనుగోళ్లు
- మృగశిర కార్తెకి చేపల ప్రసాదం


# 'జూన్' మాసం వెరీ కాస్ట్లీ?!

- ఖరీఫ్ సాగుకు పెట్టుబడి ఖర్చులతో సతమతమవుతున్న రైతన్నలు
- పిల్లల పాఠశాలల ఖర్చులతో ఉక్కిరిబిక్కిరవుతున్న తల్లిదండ్రులు
- జూన్ నెలలోని ఖర్చుల సమస్యలను అధిగమించేందుకు నిపుణులు ఇచ్చే సలహాలివే



హైదరాబాద్

ప్రతి ఏటా జూన్ నెల వచ్చిందంటే చాలు పిల్లల చదువుల ఖర్చులతో తల్లిదండ్రులు, బదిలీల ఖర్చులతో ఉద్యోగులు పడే బాధలు, ఖరీఫ్ సాగుకు పెట్టుబడి ఖర్చులతో రైతులు పడే అవస్థలు మాటల్లో చెప్పలేము. దీనిని ఉద్దేశించి అనేక మంది ముందు నుంచే ప్రణాళికలు వేసుకుంటారు. ఇలా చేసే వారికి ఇబ్బందులు తక్కువగానే ఉంటాయి. అయితే ప్రణాళిక లేనివారు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు మాత్రం 'అమ్మో జూన్' అనే పరిస్థితులు నెలకొంటున్నాయి. వేసవి ఎండల నుంచి ఉపశమనం లభించింది అనుకునేలోపు అనేక రకాల ఖర్చుల భారంతో నెల మొత్తం ఉక్కిరి బిక్కిరి అవుతుంటారు. సరైన ప్రణాళికతో అడుగులు వేస్తే ఈ కష్టాలను సులువుగా అధిగమించొచ్చని నిపుణులు అంటున్నారు. మరి ఎలా ప్లాన్ చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రైవేటు ఉద్యోగుల వేతనాలు, ఉపాధి శ్రామికులు, - మిగతా3లో



## ఇరాన్, ఇజ్రాయెల్ ఘర్షణపై భారత్ ఆందోళన

## 2028నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తాం

- బొగ్గు వినియోగంలో చైనా, భారత్‌లదే పైచేయి
- బొగ్గునిల్వల్లో మనం 5వ ప్లేసులో ఉన్నాం
- బొగ్గు ద్వారానే 72 శాతం విద్యుత్ ఉత్పత్తి
- మీడియా సమావేశంలో బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్

యూపీఏ పాలనలో అవినీతిమయంగా ఉన్న కోల్ సెక్టార్‌ను 12 ఏళ్లలో అనేక సంస్కరణలతో అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ ఎఫ్?ఎన్?సీసీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన బొగ్గు గనులశాఖకు సంబంధించి - మిగతా3లో

# ఐక్యతతో డీలిమిటేషన్ బిల్లును ఓడించాం

కాంగ్రెస్ నేతృత్వంలో ఢిల్లీ వేదికగా సోమవారం ప్రారంభమైన ఇండి కూటమి సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలు హాజరయ్యారు. ఈ భేటీలో కేంద్రంపై పోరాటంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ప్రజా సమస్యలే అజెండాగా ముందుకు సాగాలని విపక్ష నేతలు నిర్ణయించారు. రెండేళ్ల తర్వాత ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సమావేశమైన ప్రతిపక్ష నేతలు దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అందరూ కలిసి అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కూటమి ఛైర్మన్, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రారంభోన్యాసం చేశారు. పార్లమెంటులో రాజ్యాంగ (131 సవరణ) బిల్లు, డీలిమిటేషన్ బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లులను ఓడించడంలో కూటమి కనబరిచిన ఐక్యతను ఖర్గే ప్రశంసించారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లను ప్రస్తావించారు. ాг×= పేరుతో లక్షలమంది ఓటు హక్కులను కాలరాస్తున్నారని, దర్యాప్తు సంస్థలను పావులుగా వాడుకుంటూ కేంద్రం బీజేపీయేతర రాష్ట్రాలపై వివక్ష చూపిస్తోందని మండిపడ్డారు. పెరిగిపోతున్న నిత్యావసరాల ధరలు, నిరుద్యోగం, పరీక్షల వ్యవస్థ వైఫల్యం వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు.



"ఇండియా బ్లాక్ నాయకుల ఈ సమావేశానికి మీ అందరికీ స్వాగతం పలుకుతున్నాను. ఈ కూటమి మూడేళ్ల మూడేళ్ల కిందట ఏర్పడింది. మన ముందున్న సమస్యలు మీ అందరికీ బాగా తెలుసు. అందుకే కాబట్టి నేను ఎక్కువసేపు మాట్లాడదలచుకోలేదు. 2026 ఏప్రిల్ 17న లోక్‌సభలో మనమందరం ఏకమై, డీలిమిటేషన్‌పై మోదీ ప్రభుత్వ దురుద్దేశపూర్వక బిల్లులను ఓడించి, మన ఐక్యతను,సంఘీభావాన్ని చాలా నిర్ణయాత్మకంగా ప్రదర్శించాము" అని అన్నారు.

**ఎజెండా ఏంటంటే?**

కూటమిలోని కొన్ని భాగస్వామ్య పక్షాల మధ్య ఇటీవల విభేదాలు తలెత్తడంతో ఈ సమావేశంపై ఉత్కంఠ నెలకొంది. అయితే సమావేశ ఎజెండా గురించి అడగ్గా విపక్ష నేతలను మీడియా అడగ్గా, దీనిపై కూటమి భాగస్వాములు సమష్టిగా నిర్ణయం తీసుకుంటాయని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడమే అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు. అయితే ఈ సమావేశంలో చర్చలకు సంబంధించిన మరిన్ని విషయాలను త్వరలోనే వెల్లడిస్తామని అఖిలేశ్ యాదవ్ చెప్పారు.

మరోవైపు, చాలా రోజుల తర్వాత జరుగుతున్న ఈ సమావేశం ప్రతిపక్షాలకు ముఖ్యమైనదని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా అన్నారు. అయితే దీనికి సంబంధించి ప్రత్యేకమైన అజెండా ఏమీ లేదని తెలిపారు. 'బీజేపీ హటావో, దేశ్ బచావో' పిలుపుతో ప్రతిపక్ష కూటమి ఏర్పడిందని గుర్తుచేసిన ఆయన, ప్రజలకు సంబంధించిన సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ భాగస్వామ్య పార్టీలు పరస్పర విశ్వాసం, గౌరవంతో ఎలా కలిసి పనిచేయగలవు? అనే దానిపై సమావేశంలో చర్చిస్తారని రాజా తెలిపారు.

**డీఎంకే దూరం కాకుండా చర్చలు**

ప్రతిపక్ష కూటమి సమావేశంపై ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ సోమవారం బారామతిలో మీడియాతో మాట్లాడారు. ఇండి కూటమికి డీఎంకే దూరంకానుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మిత్ర పక్షాల పార్టీల కీలక నాయకులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇవాళ ఢిల్లీలో జరుగుతున్న సమావేశంలో కూటమిలోని సభ్యులు ఎలాంటి తీవ్రమైన నిర్ణయాలు లేదా చర్యలు తీసుకోకూడదని విజ్ఞప్తి చేయనున్నట్లు చెప్పారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి డీఎంకే దూరం కానుందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న 8 -15 రోజుల్లో కూటమికి చెందిన కీలక నేతలతో సమావేశం నిర్వహించి, సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు ప్రయత్నిస్తామని పవార్ పేర్కొన్నారు. ఇలాంటి చర్చల వల్ల పరిష్కారం తప్పకుండా దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్, సోనియాగాంధీ, టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ, తేజస్వి యాదవ్, అఖిలేష్ యాదవ్, సుప్రియా సూలే, ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ సహా 23 పార్టీల ప్రతిపక్ష నేతలు హాజరయ్యారు. అయితే ఇవాళ మధ్యాహ్నం కూటమి నేతలు ప్రెస్?మీట్ నిర్వహించనున్నారు. అయితే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ తమకు ద్రోహం చేసిందని ఆరోపించిన డీఎంకే ఈ సమావేశానికి దురంగా ఉంది. అలాగే ఇండి కూటమిలో తాము భాగం కాదని ఇప్పటికే ప్రకటించిన ఆప్? కూడా ఈ సమావేశానికి హాజరుకావడం లేదు.

# సంక్షోభం వల్లే ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యమైంది

ప్రపంచ సంక్షోభం కారణంగా ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యంగా మారిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. గ్యాస్ సిలిండర్ ధరల పెంపు పట్ల కేంద్రం కూడా బాధపడుతోందని, అలాగే విచారం వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు. ఇంధన రవాణా సజావుగా సాగకపోవడం, చాలా పరిమిత వనరుల నుంచే ఎల్‌పీజీ లభించడం వంటి సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. కర్ణాటకలోని ధార్వాడ్‌లో విలేకరులతో జరిగిన సంభాషణలో ప్రహ్లాద్ జోషి ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**'ప్రపంచం తీవ్రమైన సంక్షోభాలతో సతమతమవుతోంది'**

"గ్యాస్ సిలిండర్ ధరల పెంపు పట్ల మేము కూడా చాలా బాధపడుతున్నాం, విచారం వ్యక్తం చేస్తున్నాం. కానీ మమ్మల్ని విమర్శించే ముందు ప్రతి ఒక్కరూ ప్రపంచవ్యాప్త పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ప్రపంచం తీవ్రమైన సంక్షోభాల మధ్య సతమతమవుతోంది. రవాణా సజావుగా సాగకపోవడం, చాలా పరిమిత వనరుల నుంచే ఎల్‌పీజీ లభించడం వంటి సమస్యలు ఉన్నాయి. ఎల్‌పీజీ, పెట్రోల్/డీజిల్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం సేకరణ వనరులను పెంచడానికి ప్రయత్నిస్తోంది. భారత్‌కు చాలా దూరంలో ఉన్న దేశాల నుంచి కూడా గ్యాస్, ఇంధన సేకరణ జరుగుతోంది. రవాణా ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి. మూల ధర కూడా అధికంగా ఉంది. అలాగే 40-45 రోజుల రవాణా సమయం కారణంగా బీమా ఖర్చులు



కూడా పెరిగాయి. కాబట్టి సామాన్యుల గురించి మాకూ ఆందోళన ఉంది. కానీ అదే సమయంలో గ్యాస్ ధరల పెంపు అనివార్యంగా మారింది. "

**అధికార పార్టీలో తీవ్ర అసంతృప్తి : ప్రహ్లాద్ జోషి**

అలాగే కన్నడనాట రాజకీయాలపై కూడా ప్రహ్లాద్ జోషి కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, బంధుప్రీతి, వర్గపోరుతో సతమతమవుతోందని ఆరోపించారు. అధికార పార్టీలో అంతర్గత అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఒక మంత్రి రాజీనామా చేశారని, మరికొందరు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. డీకే సర్కార్ పాలన అంత సవ్యంగా లేదని ఈ పరిస్థితులే స్పష్టం చేస్తున్నాయని అన్నారు.

**పెరిగిన గ్యాస్ ధర**

ప్రపంచవ్యాప్తంగా ఇంధన వ్యయాలు పెరిగి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో గృహ వినియోగ వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధర సిలిండర్‌కు రూ. 29 మేర పెంచింది కేంద్ర ప్రభుత్వం. గత మూడు నెలల్లో ఎల్‌పీజీ ధర పెరగడం ఇది రెండోసారి. పశ్చిమాసియాలో ఘర్షణల కారణంగా ఇంధన సరఫరాకు అంతరాయం కలిగి అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 7న సిలిండర్‌పై రూ. 60 పెంచింది. మళ్లీ జూన్ 7న గ్యాస్ సిలిండర్ రేటును పెంచుతూ కేంద్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. తాజా రేటు పెంపునకు ముందు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు విక్రయించే ప్రతి ఎల్‌పీజీ సిలిండర్‌పై సుమారు రూ. 703 నష్టాన్ని చవిచూస్తున్నట్లు అంచనా.

**గ్యాస్ రేటు పెంపును సమర్థించుకున్న కేంద్రం**


కాగా, వంట గ్యాస్ ధరల పెంపును సమర్థించుకుంటూ కేంద్రం కీలక ప్రకటన చేసింది. పశ్చిమాసియాలో అవాంతరాల తర్వాత ఎల్‌పీజీ ధర గణనీయంగా పెరిగినా ప్రపంచంలో అతి తక్కువ ధర మన దేశంలోనే ఉందని వెల్లడించింది. ఇళ్లకు వంటగ్యాస్ సిలిండర్ సరఫరాకు రూ. 1,600కుపైగా ఖర్చవుతోందని పేర్కొంది. సౌదీ కాంట్రాక్ట్ ప్రైస్‌తో ముడిపడి ఇది మారుతుంటుందని వెల్లడించింది. హర్మూజ్ జలసంధి వద్ద ఏర్పడిన అంతరాయాల వల్ల గల్ఫ్ ప్రాంతం నుంచి సరఫరా తగ్గడంతో ఫిబ్రవరి నుంచి గ్యాస్ ఈ ప్రామాణిక ధర సుమారు 46 శాతం పెరిగిందని చెప్పింది. అయినప్పటికీ పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాల కంటే తక్కువ ధరకే భారత్‌లో వంట గ్యాస్ దొరుకుతోందని స్పష్టం చేసింది.

# ఇరాన్, ఇజ్రాయెల్ ఘర్షణపై భారత్ ఆందోళన

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పశ్చిమాసియా ప్రాంతం మరోసారి అశాంతి దిశగా సాగుతోంది. పరస్పర దాడులు, క్షిపణి దాడులతో పరిస్థితి ఆందోళనకరంగా మారిన నేపథ్యంలో భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెంటనే ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని, శాంతి స్థాపన కోసం జరుగుతున్న దౌత్య చర్చలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్ని పక్షాలకు పిలుపునిచ్చింది. పశ్చిమాసియాలో తిరిగి దాడులు ప్రారంభం కావడం అంతర్జాతీయ సమాజానికి తీవ్ర ఆందోళన కలిగిస్తున్న విషయమని భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే 100 రోజులకు పైగా కొనసాగుతున్న ఈ ఘర్షణలు భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగించాయని తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు ఇంధన సరఫరాలపై కూడా ఈ యుద్ధ ప్రభావం తీవ్రంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేసింది.

"పశ్చిమాసియాలో మళ్లీ దాడులు ప్రారంభం కావడం పట్ల భారత్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. ఈ పరిణామాలు ప్రపంచ దేశాలన్నింటికీ ఆందోళన కలిగిస్తున్నాయి. 100 రోజులకు పైగా కొనసాగుతున్న ఈ ఘర్షణల వల్ల మానవతా సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఇంధన సరఫరాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోంది" అని విదేశాంగ శాఖ పేర్కొంది. అన్ని పక్షాలు వెంటనే ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని, పౌరులకు ఎలాంటి హాని జరగకుండా చర్యలు తీసుకోవాలని భారత్ సూచించింది. ప్రస్తుతం కొనసాగుతున్న దౌత్య చర్చలను త్వరగా ముగించి శాంతి, స్థిరత్వం పునరుద్ధరించే దిశగా ముందుకు సాగాలని కోరింది.

ఇటీవల జరిగిన పరిణామాల్లో ఇజ్రాయెల్ పశ్చిమ, మధ్య ఇరాన్ ప్రాంతాల్లో వైమానిక దాడులు నిర్వహించింది. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ ఉత్తర ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులు చేపట్టినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. దీంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఏప్రిల్‌లో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ఇదే అతిపెద్ద ఉద్రిక్తతగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత 24 గంటల్లో పలు నగరాలపై దాడులు, కీలక స్థావరాలపై వైమానిక దాడులు, భారీ స్థాయిలో క్షిపణుల ప్రయోగం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో ప్రాంతీయ భద్రతపై ఆందోళనలు మరింత పెరిగాయి.



ఇక ఎర్ర సముద్రం ప్రాంతంలో పరిస్థితులు కూడా ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్‌కు చెందిన నౌకల రాకపోకలను నిషేధిస్తున్నట్లు ప్రకటించినట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన సముద్ర మార్గాల్లో ఇది కొత్త సవాళ్లను సృష్టించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు పరస్పర దాడులను నిలిపివేయాలని కోరినట్లు సమాచారం. రెండు దేశాలు సంయమనం పాటించి పరిస్థితిని మరింత ఉద్రిక్తం కాకుండా చూడాలని ఆయన సూచించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

ఫిబ్రవరి చివర్లో ప్రారంభమైన ఈ ఘర్షణ ఇప్పటివరకు ముగిసే సూచనలు కనిపించకపోవడం ప్రపంచ దేశాలను కలవరపెడుతోంది. ముఖ్యంగా ఇంధన ఉత్పత్తి, సరఫరాలపై ప్రభావం పడటం వల్ల చమురు ధరలు పెరిగే అవకాశాలపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా ప్రాంతీయ భద్రత, వాణిజ్య మార్గాల రక్షణ, ప్రపంచ ఆర్థిక స్థిరత్వంపై కూడా ఈ యుద్ధం ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో శాంతియుత పరిష్కారమే ఏకైక మార్గమని భారత్ మరోసారి స్పష్టం చేసింది. యుద్ధం కంటే దౌత్య చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొంటూ, అన్ని పక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరింది. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం పునరుద్ధరణ కోసం జరుగుతున్న చర్చలు విజయవంతం కావాలని ఆకాంక్షించింది.

## జూలైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం



సుదీర్ఘకాలంగా చర్చల దశలో ఉన్న భారత్-అమెరికా ప్రతిష్ఠాత్మక వాణిజ్య ఒప్పందం తుదిదశకు చేరుకుంది. వచ్చే జూలైలో ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి విడత ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఇటీవలి కాలంలో పన్నుల విషయంలో ఇరుదేశాల మధ్య స్వల్ప వివాదం తలెత్తినప్పటికీ చర్చలు మాత్రం వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించుకుంటూ.. పరస్పర మార్కెట్ భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడమే ఈ ద్వైపాక్షిక ఒప్పందం ముఖ్య ఉద్దేశమని గోయల్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల భారతీయ ఎగుమతిదారులకు అమెరికా మార్కెట్‌లో భారీ ప్రయోజనం చేకూరనుంది. గత కొన్ని వారాలుగా ఇరుదేశాల ఉన్నతాధికారుల మధ్య చర్చలు ఊపందుకున్నాయని, అందరూ ఊహించిన దానికంటే ముందే ఒక మంచి నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు జూన్ 5న ఢిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో అమెరికా వాణిజ్య విభాగానికి చెందిన పూర్తిస్థాయి బృందం పాల్గొందని గోయల్ గుర్తుచేశారు. ఆ భేటీలోనే ఒప్పందానికి అడ్డంకిగా ఉన్న చాలా అంశాలపై ఒక స్పష్టత వచ్చిందన్నారు. జూలై మధ్య నాటికి ఇరుదేశాల ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేసేలా మొదటి విడత ఒప్పందాన్ని అమలుచేసే స్థితికి చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. నిజానికి ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఈ వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాల మధ్య ఒక ప్రాథమిక అవగాహన కుదిరింది. కానీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన కొన్ని పన్నుల నిర్ణయాలపై చట్టపరమైన సవాళ్లు ఎదురుకావడంతో చర్చలు కాస్త నెమ్మదించాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారుల భేటీ తర్వాతే మళ్లీ ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది. ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లు ఇంకా ఎదురవుతూనే ఉన్నాయి. భారత్ నుంచి వచ్చే దిగుమతులపై అదనంగా 12.5 శాతం పన్ను విధించాలని అమెరికా గత వారమే ఓ ప్రతిపాదన తెచ్చింది. నిర్బంధ శ్రమ ద్వారా తయారయ్యే వస్తువుల దిగుమతులను అడ్డుకోవడంలో భారత్ తగిన చర్యలు తీసుకోలేదనే నెపంతో ఈ ప్రతిపాదన చేశారు. అయినప్పటికీ వాణిజ్య బంధాన్ని దెబ్బతీసుకోవద్దనే ఉద్దేశంతో ఇరుదేశాలు చర్చలను నిరంతరం కొనసాగిస్తున్నాయి. అమెరికా ప్రస్తుతం భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో ఒకటిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థలను సురక్షితం చేసుకోవడానికి దేశాలు ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ ఒప్పందం భారత్‌కు ఎంతో కీలకం కానుంది. మంత్రి పీయూష్ గోయల్ చెప్పిన టైమ్‌లైన్ ప్రకారం అన్నీ సజావుగా సాగితే జూలై మధ్యకల్లా ఇరుదేశాల మధ్య సరికొత్త ఆర్థిక అధ్యాయం మొదలవుతుంది.

## అంగీకారంతో కూడిన శారీరక సంబంధం చెడు ప్రవర్తనకు సంకేతం కాదు



మేజర్ల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పెళ్లి కాని ఇద్దరు వయోజనులు పరస్పర అంగీకారంతో శారీరక సంబంధాన్ని కలిగి ఉండడాన్ని చెడు ప్రవర్తనగా భావించకూడదని స్పష్టం చేసింది. ప్రేమ విషయంలో నమోదైన ఒక క్రిమినల్ కేసును విచారించిన జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అలాగే కేసులో తెలంగాణ పోలీస్ నియామక మండలికి కీలక ఆదేశాలు జారీ చేసింది. నియామక ప్రక్రియలో పరిగణించి ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించింది. కేసు వివరాల ప్రకారం, పిటిషన్ దారుడు తన పొరుగింటి యువతితో కొన్నేళ్ల పాటు ప్రేమ సంబంధం కొనసాగించాడు. ఇద్దరి మధ్య ఉన్న ఆ సంబంధం తర్వాత వివాహ సంబంధంగా మారలేదు. దీంతో 2014లో వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి మోసం చేశాడంటూ అతడిపై కేసు నమోదైంది. అయితే తర్వాత ఇరువురు పరస్పర అంగీకారంతో రాజీకి వచ్చారు. 2015లో లోక్ అదాలత్‌లో ఆ వివాదం పరిష్కారమైంది. కేసును కొనసాగించేందుకు యువతి ఆసక్తి చూపలేదు. దీంతో వ్యవహారం అక్కడితో ముగిసింది. అయినప్పటికీ, ఆ కేసు నేపథ్యంలో అతడిపై నైతిక అపరాధం (మోరల్ టర్పిట్యూడ్) ముద్ర పడిందని భావించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు నియామకాన్ని రద్దు చేసింది. దీనిని సవాలు చేస్తూ అభ్యర్థి న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి అతడి వాదనను సమర్థిస్తూ నియామకాన్ని మరోసారి పరిశీలించాలని ఆదేశించారు. ఆ తీర్పును సవాలు చేస్తూ అధికారులు అప్పీల్‌కు వెళ్లగా, చివరకు సుప్రీంకోర్టు కూడా అభ్యర్థికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

**వివాహంతోనే ప్రేమ ముగియాలనే నియమం లేదు!**

ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రతి ప్రేమ సంబంధం వివాహంతోనే ముగియాలనే నియమం లేదని పేర్కొంది. కేవలం వివాహం జరగలేదనే కారణంతో ఒక వ్యక్తి మరొకరిని మోసం చేశాడని తేల్చేయడం సరికాదని స్పష్టం చేసింది. సంబంధం విఫలమైందంటే అది తప్పనిసరిగా మోసమే అని భావించలేమని పేర్కొంది. అదేవిధంగా, సంబంధంలో బెదిరింపులు లేదా ఒత్తిడి ఉన్నట్లు ఆధారాలు ఉంటే నియామక సంస్థలు అభ్యర్థి అర్హతపై సందేహాలు వ్యక్తం చేయవచ్చని ధర్మాసనం తెలిపింది. అయితే ప్రస్తుత కేసులో అలాంటి పరిస్థితులు ఏవీ కనిపించలేదని పేర్కొంది. యువతితో బలవంతంగా రాజీ ఒప్పందం చేసుకున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది.

**చట్టపరమైన పరిమితుల్లోనే!**

క్రిమినల్ న్యాయ వ్యవస్థలో ఒక వ్యక్తిపై ఆరోపణలు నిరూపితమయ్యే వరకు అతడిని నిర్దోషిగానే పరిగణిస్తామని సుప్రీంకోర్టు గుర్తు చేసింది. ఆరోపణలు ఉన్నాయనే కారణంతోనే అతడిని దోషిగా చూడలేమని తెలిపింది. ముఖ్యంగా మోసం జరిగిందా లేదా అనే విషయాన్ని సంబంధిత బాధితురాలు మాత్రమే వివరించగలదని పేర్కొంది. ఈ కేసులో యువతి స్వయంగా కేసును కొనసాగించేందుకు ఆసక్తి చూపకపోవడం, ఎలాంటి సాక్ష్యాలు సమర్పించకపోవడం, పైగా రాజీకి అంగీకరించడం వంటి అంశాలను ధర్మాసనం ప్రస్తావించింది. అలాంటి పరిస్థితుల్లో నియామక అధికారులు తమంతట తామే ఊహాగానాలు చేసి అభ్యర్థి వ్యక్తిత్వంపై చెడు అభిప్రాయం ఏర్పరచుకోవడం సమంజసం కాదని స్పష్టం చేసింది. సంబంధిత వ్యక్తుల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన అంశాలను చట్టపరమైన పరిమితుల్లోనే పరిశీలించాలని సుప్రీంకోర్టు సూచించింది. చట్టం నిషేధించని వ్యక్తిగత సంబంధాలను ఆధారంగా చేసుకుని ఒకరి ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయడం సరైంది కాదనే సందేశాన్ని ఈ కేసులో తీర్పు ద్వారా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చింది.

# తెలంగాణను తాకిన నైరుతి రుతుపవనాలు

-మొదటిపేజీ తరువాయి

ఆగమనంతో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉంది. జూన్ 4న కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు జూన్? 06 ఏపీలోని రాయలసీమ ప్రాంతంలోకి ప్రవేశించడంతో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి రాకకు ముందునుంచే తెలంగాణలోని పలు గ్రామాల్లో భారీగా వర్షాలు పడుతున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్?నగర్?లో వర్షానికి రహదారులు జలమయం అయ్యాయి. దీంతో వాహనదారులు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఎండ వేడికి ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. నైరుతి రుతుపవనాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ఉంటుంది. అది ఎలా అంటే కొన్ని అంశాలను పరిశీలిస్తే మనకు లోతుగా అవగాహన వస్తుంది.



### వ్యవసాయ రంగానికి ఊతం

భారతదేశంలోని ప్రధానంగా పండించే వరి, పత్తి, మిరప, వేరుశనగ, మొక్కజొన్న, చెరకు, పప్పుధాన్యాల సాగు పూర్తిగా ఈ కాలం వర్షాలపైనే ఆధారపడి ఉంటుంది. దేశంలో కోట్లాది మంది రైతులు, వ్యవసాయ కూలీల బతుకుదెరువు ఈ నైరుతి రుతుపవనాల కదలికలపైనే ఉంటుంది.

### నీటి వనరుల పునరుద్ధరణ

ఈ కాలంలో కురిసే విస్తారమైన వర్షాల వల్ల ఎండిపోయిన బావులు, బోరుబావుల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి. కృష్ణా, గోదావరి వంటి ప్రధాన నదులు, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు, గ్రామాల్లోని చెరువులు, కుంటలు ఈ వర్షాల వల్లే జలకళను సంతరించుకుంటాయి. వీటి వల్ల మత్స్య సంపద (స్థానిక వనరు) పెరిగి ఆదాయం సమకూరుతుంది. గ్రామాల్లోని చేతివృత్తులకు పని లభిస్తుంది.

### నీటితోనే బతుకు

వర్షాల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు సంభవిస్తాయి. వానలకు చెరువులు నిండటంతో ప్రభుత్వం ఉచితంగా వదిలే చేప పిల్లలు వేగంగా పెరుగుతాయి. ఇది మత్స్యకారుల కుటుంబాలకు భారీ ఆదాయాన్ని ఇస్తుంది. భూమిలో తేమ పెరిగి తాటి, ఈత చెట్లు ఏపుగా పెరుగుతాయి. దీంతో గీత కార్మికులకు ఉపాధి మరింత మెరుగవుతుంది. రైతులు సాగుకు ఉపయోగించే పనిముట్ల మరమ్మతుల అవసరం పడుతుంది. దీంతో విశ్వబ్రాహ్మణులకు ఉపాధి పెరగడంతో ఆదాయం పొందుతారు. ఇలా ఒక్కటి కాదు గ్రామంలో ఉన్న అన్ని సామాజిక వర్గాల వారికి, చేతి వృత్తులకు నీటితో వీడదీయలేని అనుబంధం ఉంది.

### ఆర్థిక వ్యవస్థకు బలం

ఈ వానల వల్ల పంటలు ఉత్పత్తి జరుగుతుంది. దేశంలో తగినంత ఆహార ధాన్యాలు ఉంటే ఆహార కొరత రాకుండా ఉంటుంది. దీని వల్ల దేశంలో ఆహార కొరత ఉండదు. పంటలు బాగా పండితే మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య మానవుడి కొనుగోలు శక్తికి తగినట్లుగా అదుపులో ఉంటాయి.

### పర్యావరణం, విద్యుత్ ఉత్పత్తి

జలాశయాల్లో నీటి నిల్వలు పెరగడం వల్ల తక్కువ ఖర్చుతో జలవిద్యుత్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో థర్మల్? విద్యుదుత్పత్తి తగ్గి బొగ్గు మండిచడం తగ్గుతుంది. దీని వల్ల కాలుష్యం తగ్గి పచ్చదనం పెరుగుతుంది. ఇంకా అనేక లాభాలు ఉన్నాయి. కండలు కరిగే వేసవి కాలం తర్వాత వచ్చే నైరుతి గాలులు భూతాపాన్ని తగ్గించి, పకృతి మొత్తాన్ని పచ్చదనంతో నింపుతాయి. ఇది ఒకరకంగా అద్భుతమైన శక్తి అనే చెప్పాలి.

# 2028నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తాం

-మొదటిపేజీ తరువాయి

పలు అంశాలను వెల్లడించారు. ప్రపంచంలోనే భారత్ కోల్ ఉత్పత్తి, వినియోగంలో రెండో స్థానంలో ఉందని, మన దగ్గర నిల్వల ప్రకారం ప్రపంచంలో ఐదో స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం దేశంలో 72 శాతం విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ ద్వారానే ఉత్పత్తి అవుతుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారీ స్థాయిలో బొగ్గును ఉత్పత్తిని చేస్తూ దేశంలో సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు. నూతన భారత నిర్మాణంలో బొగ్గు రంగం కీలకపాత్ర పోషిస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ హయాంలో కోల్ అంటే స్కామ్స్, అవినీతి, అనిశ్చితికి కేరాఫ్‌గా ఉండేదని, అప్పటి బొగ్గు గనుల మంత్రి జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. రూ.1.89 లక్షల కోట్ల బొగ్గు స్కామ్ జరిగిందని కాగ్ నివేదిక ఇచ్చిందన్న ఆయన కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన కోల్ మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బొగ్గు రంగంలో కీలక సంస్కరణలు తెచ్చినట్లు వెల్లడించారు.

అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి కంపెనీ : 12 ఏళ్లలో ఒక్క అక్రమం జరగకుండా చర్యలు చేపట్టామని, ప్రపంచంలో బొగ్గు ఉత్పత్తి చేసే రెండో అతిపెద్ద దేశంగా భారత్ నిలిచిందని కిషన్ రెడ్డి తెలిపారు. బొగ్గు వినియోగంలోనూ చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. బొగ్గు నిల్వలు ఉన్న దేశాల్లో భారత్ ఐదో స్థానంలో ఉందన్న కిషన్‌రెడ్డి కోల్ ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి కంపెనీ అని స్పష్టం చేశారు. ప్రస్తుతం 426 గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతోందని దేశ చరిత్రలో తొలిసారి బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో రికార్డు సాధించామన్నారు.

ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌పై అధ్యయనం చేస్తున్నామని, ఇందుకోసం ఈనెల 11న ప్రైవేట్ కంపెనీలతో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. 2028 నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తామన్న ఆయన క్రిటికల్ మినరల్స్ మిషన్



ప్రయోగానికి రూ.1,500 కోట్లు కేటాయిస్తామన్నారు. అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్స్ బ్లాక్స్ తీసుకున్నామని, తమ ప్రభుత్వం వస్తే సింగరేణి కార్మికుల ఆదాయపన్ను చెల్లిస్తామని ప్రకటించారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ క్రియేట్ చేశామని తెలిపారు. 24 క్రిటికల్ మినరల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నట్లు చెప్పారు.

"నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 12 ఏళ్లలో అనేక రకాల సంస్కరణలు తీసుకొచ్చాం. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా రెండేళ్లుగా పని చేస్తున్నా. బొగ్గు గనుల శాఖ ద్వారా నేరుగా 5 లక్షలు, పరోక్షంగా 25 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. రైల్వేకు 51 శాతం ఆదాయాన్ని బొగ్గు గనుల శాఖ ద్వారా కల్పిస్తున్నాం. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తులో 72శాతం బొగ్గు ఆధారంగానే వస్తుంది. విద్యుత్తు కోతలు లేని నవ భారత నిర్మాణంలో బొగ్గు ప్రధాన భూమిక పోషించింది. కాంగ్రెస్ హయాంలో బొగ్గు కుంభకోణాలు జరిగేవి. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. ప్రపంచంలోనే భారత్ కోల్ ఉత్పత్తి, వినియోగంలో రెండో స్థానంలో ఉంది. మన దగ్గర నిల్వల ప్రకారం ప్రపంచంలో ఐదో స్థానంలో ఉన్నాం" -కిషన్ రెడ్డి, కేంద్ర బొగ్గు, గనుల

# చర్చకు సిద్ధమా!

-మొదటిపేజీ తరువాయి

కాలుష్యం వల్ల ఢిల్లీలో స్కూళ్లు, ప్రధాని కార్యాలయాన్నే మూసేశారు. మన హైదరాబాద్ నివాసానికి అనుకూలంగా ఉంది. పెద్ద నగరాలకు ఉన్న సమస్యలు హైదరాబాద్‌లో లేకుండా చూసేందుకు నిపుణులతో కమిటీ వేశాం. మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో భవిష్యత్తు తరాలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

దేశంలో 6 పెద్ద (ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూర్, హైదరాబాద్) నగరాలే దేశ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఢిల్లీలో వాతావరణం ఎలా ఉందో చూశామని, కాలుష్యం వల్ల ఢిల్లీలో స్కూళ్లు, ప్రధాని కార్యాలయాన్నే మూసేశారని పేర్కొన్నారు. దేశంలోని అన్నీ ప్రధాన నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయన్న ఆయన హైదరాబాద్ మాత్రం నివాసానికి అనుకూల నగరమని కొనియాడారు. పెద్ద నగరాల్లో ఉన్న సమస్యలు ఇక్కడ లేకుండా చేసేందుకు నిపుణులతో కమిటీ వేశామని, పాలనా సమన్వయం కోసమే 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైబరాబాద్ కార్పొరేషన్‌లో ఐటీ కంపెనీలు ఉన్నాయని, దేశ ఐటీ ఎగుమతుల్లో 16.77 శాతం హైదరాబాద్ నుంచే సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. అంతకు ముందు రూ.1674.74 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ముందుగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవనం, మియాపూర్‌లో ద్విముఖ పైవంతెన, 2 అండర్‌పాస్‌లు, మియాపూర్ నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్ వరకు ఆరు వరుసల ద్విముఖ పైవంతెన, శేరిలింగంపల్లి రైల్వేస్టేషన్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మియాపూర్ లక్ష్మీనగర్‌లో బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. "తెలంగాణలో 8



మంది బీజేపీ ఎంపీలు గెలిస్తేనే మోదీ ప్రధానమంత్రి అయ్యారు. తెలంగాణ ప్రయోజనాలపై మీరు మోదీని అడగరా మూసీనది ప్రక్షాళన కోసం అనుమతులు తీసుకురమ్మంటే అది చేతకాదు. కిషన్‌రెడ్డి ప్రధానమంత్రి మోదీని అడగాలి. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టులో తుమ్మిడిహెట్టి నిర్మాణం చేయాలంటే మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చిద్దామంటే అడ్డుపడుతున్నది మీరు కాదా? ఎందుకు అడ్డుకుంటున్నారు"

### బీజేపీ ఎంపీలు తెలంగాణకు ఏం తెచ్చారు

ఎన్నికలకు 6 నెలల ముందు రాజకీయం మాట్లాడుకుందామని, ఈ రెండేళ్లు అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలను పంపిస్తేనే మోదీ ప్రధానమంత్రి అయ్యారని అన్నారు. 8 మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు గులాంలా ఎందుకు పనిచేస్తున్నారని ఆయన నిలదీశారు. ఇక్కడ ఉన్న ప్రజలు మీకు ఓట్లు వేయలేదా? అని ప్రశ్నించారు. రెండేళ్లలో ఏం చేయలేదని తనను అడుగుతున్నారని ముందు మీరేం చేశారో చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు నీటి పారుదల ప్రాజెక్టు నిధులు రాకుండా అడ్డుపుల్ల పెట్టారని ధ్వజమెత్తారు. సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తే ఆహా ఓహో అంటున్న వీళ్లు మూసి ప్రక్షాళనకు సహకరించమని బీజేపీ ఎంపీలు అడగాలి కదా అని చెప్పారు.

### నేను ఒప్పిస్తే ఆయన ఆపుతున్నారు

తాను ఢిల్లీకి వెళ్లిన 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి వెళ్లి అన్ని పనులకు అడ్డుతగులుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఢిల్లీకి ఇద్దరం కలిసి వెళదాం అంటే కిషన్‌రెడ్డి రావట్లేదన్నారు. తాను మోదీని కలిసిన 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి కలుస్తున్నారని, తాను ఏ కేంద్రమంత్రిని కలిస్తే 3 రోజుల తర్వాత కిషన్‌రెడ్డి వెళ్లి కలుస్తున్నట్లు చెప్పారు. తాను వెళ్లి ప్రాజెక్టుల కోసం ప్రధానిని, కేంద్రమంత్రులను ఒప్పిస్తే, నిధులు, ప్రాజెక్టులు ఇస్తే కాంగ్రెస్‌కు, రేవంత్‌రెడ్డి పేరు వస్తుందని కిషన్‌రెడ్డి కర్ర అడ్డం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు ఫామ్‌హౌస్‌లో పడుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా కేసీఆర్?పై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. 12 ఏళ్లుగా ప్రధాని మోదీ ఏం చేశారో రెండేళ్లు సీఎంగా తాను ఏం చేశానో చర్చకు సిద్ధమన్నారు. గాజులరామారంలో వంద ఎకరాల్లో అంతర్జాతీయ బస్ టెర్మినల్‌ను నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. విశ్వనగరంలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

హైదరాబాద్ నగరంలో లక్ష ఇళ్లు కట్టించి ప్రజలకు కేటాయిస్తామని, ఏ ప్రాంతం వారికి అక్కడే ఇల్లు కట్టించి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కబ్జా చేసిన ప్రభుత్వ భూములు గుర్తించి స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ఇప్పటి వరకు రూ.10 వేల కోట్లు చెల్లించామన్న ఆయన మహిళా సంఘాలకు వెయ్యి బస్సులు కొనిచ్చినట్లు తెలిపారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ మహాలక్ష్మి పథకం వల్లే లాభాల్లోకి వచ్చిందన్నారు.

# మృగశిరకార్తె చేపలకు భారీ డిమాండ్

రోహిణి కార్తె ఎండలకు అల్లాడిపోయిన జనం మృగశిర కార్తె రాకతో ఊపిరి పీల్చుకుంటున్నారు. మృగశిర కార్తె అంటేనే చేపల కార్తె అనేది నానుడి. ప్రతి ఏటా మృగశిర కార్తె తొలిరోజున ప్రజలంతా చేపలు తినటం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. ఈ సందర్భంగా చేపలకు భారీగా డిమాండ్? పెరిగింది. చేపల ధరలు ఆకాశాన్నంటాయి. నల్గొండ, మిర్యాలగూడలోని మార్కెట్లలో చేపల రేట్లు ఒక్కసారిగా పెరిగి ఆకాశానంటుతున్నాయి. సాధారణ రోజుల కంటే ఈరోజు వాటి ధరలు 200 శాతం అధికమయ్యాయి. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ చేపలు కొనుగోలు చేయటానికి సిద్ధమయ్యారు. దీంతో రాష్ట్రంలోని పలు మార్కెట్లలో రద్దీ ఏర్పడింది. ధరలు పెరిగినప్పటికీ వాటిని లెక్కచేయకుండా ప్రజలు చేపలను జోరుగా కొనుగోలు చేస్తున్నారు.

### చేపల విక్రయాలతో సందడి వాతావరణం

పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద ఎత్తున చేపల విక్రయాలు కొనసాగాయి. మృగశిర కార్తె రోజు చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామనే ఉద్దేశంతో ప్రజలు పెద్ద ఎత్తున చేపలను కొనుగోలు చేశారు. పరిసర గ్రామాల చెరువుల నుంచి తీసుకువచ్చిన విభిన్న రకాల చేపలను వ్యాపారులు కోల్ బెల్ట్?లో విక్రయించగా, సాధారణ రోజుల కంటే అధిక రేట్లు ఉన్నప్పటికీ కొనుగోలు చేయక తప్పడం లేదని కొనుగోలుదారులు చెప్పారు. రామగుండం, గోదావరిఖని, 8వ కాలనీలో ఎక్కడ చూసినా చేపల విక్రయాలతో సందడి వాతావరణం నెలకొంది.

### చెరువుల వద్దే చేపల అమ్మకం

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మార్కెట్లు, రైతు బజార్లలో చేపలు కొనుగోలు చేసేందుకు ప్రజలు క్యూ కట్టారు. మృగశిర కార్తెను దృష్టిలో పెట్టుకుని వ్యాపారులు పెద్ద ఎత్తున చేపలు తెప్పించి అమ్మారు. మార్కెట్లో మామూలు రోజుల్లో రొయ్యలు, బంగారు తీగలు కిలో రూ.160 విక్రయించే వ్యాపారులు నేడు రూ.200లకు విక్రయించారు. అదే నల్ల చేప అయితే రూ.400 చొప్పున అమ్మారు. చెరువు దగ్గర కిలోకు రూ.160కి చేపలు లభ్యమవుతుండటంతో జనం చెరువుల వద్దకే పెద్ద ఎత్తున వెళ్లి కొనుగోలు చేశారు.

"మా తాతల కాలం నుంచే మృగశిర కార్తెకి చేపలు తినేవారు. అప్పటి నుంచి వచ్చిన ఆనవాయితీనే ఇప్పటివరకు కొనసాగుతుంది. అందుకే ఈరోజు జనం చేపలను కొనుగోలు చేస్తున్నారు. ఆరోగ్యంగా కూడా మంచే జరుగుతుందని నమ్మకం" – పైడయ్య, స్థానికుడు

### ఉత్సాహంగా చేపల వేట

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గోపాలపురంలో మృగశిర కార్తె సందడి తెల్లవారుజామున నుంచే కనిపించింది. గ్రామంలోని 'తుర్సవారి చెరువు'లో స్థానికులు, జాలర్లు తెగ ఉత్సాహంగా చేపల వేట సాగించారు. చెరువుల నుంచి అప్పుడే పట్టిన తాజా చేపలను కొనుగోలు చేయడానికి జనం ఎగబడ్డారు. మరోవైపు కొత్తగూడ మండల కేంద్రంలో చేపల మార్కెట్లు జనంతో కిటకిటలాడాయి.

మృగశిర కార్తె రోజు చేపలు తింటే ఆరోగ్యానికి మంచిదని, కిలోల కొద్దీ చేపలను కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటీ పడ్డారు. అలాగే ప్రసిద్ధ 'పాఖాల చెరువు' నుంచి భారీ సైజు చేపలను మార్కెట్‌కు తీసుకురావడంతో జనం వాటిని కొనేందుకు అమితాసక్తి చూపారు. ధర ఎంతైనా సరే మృగశిర వేళ ముక్క లేనిదే ముద్ద దిగదంటూ ప్రతి ఇల్లూ చేపల పులుసు, ఫ్రైలతో పాటు వివిధ రకాల ఘుమఘుమలతో పండుగ వాతావరణాన్ని తలపించింది.

### పెద్దల విశ్వాసం ఇదే

సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే కాలాన్ని మృగశిర కార్తె అంటారు. ఎండాకాలం ముగిసిన తర్వాత తొలకరి జల్లులు, వర్షాలు మొదలయ్యే సమయం ఇది. ఈ కారణంగా వాతావరణంలో మార్పులు సంభవించడంతో, శరీరంలో కూడా అనేక మార్పులు సంభవిస్తాయి. రోగ నిరోధక శక్తి మందగిస్తుంది. సీజనల్ వ్యాధులు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా ఆస్తమా వంటి శ్వాసకోశ వ్యాధులు తలెత్తే అవకాశం ఉంది. అందుకే మృగశిర కార్తె రోజున ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు చేపలను విరివిగా తినాలని పెద్దలు చెబుతుంటారు. దీనివల్ల శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి, వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అడ్డుకుంటుందని పెద్దల విశ్వాసం.

## 'జూన్' మాసం - వెరీ కాస్ట్‌లీ?!

-మొదటిపేజీ తరువాయి

రోజువారీ కూలీల వేతనాలు ప్రతి సంవత్సరం పెరిగే పరిస్థితి ఉండదు. అయితే పిల్లల చదువులకు వచ్చేసరికి ప్రతి ఏటా స్కూల్? ఫీజులకు, పుస్తకాలకు వెచ్చించే సొమ్ము పెరుగుతుంది. కేవలం నర్సరీ చదువుకు పాఠశాల పరిస్థితిని అనుసరించి రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. అంటే మన చదువులు ఎంత ఖరీదుగా ఉన్నాయనే విషయం ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కేవలం పుస్తకాలు కొనుగోలు చేసేందుకే రూ.3 నుంచి రూ.8 వేల వరకు పాఠశాల యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి.

(ఈ ఖర్చుల నుంచి బయటపడాలంటే పుస్తకాలు, విద్యా సామగ్రి, యూనిఫాం, రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనాలు అందించే ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చేర్పించడం శ్రేయస్కరమని నిపుణులు చెబుతున్నారు.)

పెరిగిన సాగు ఖర్చులు

ఒక సంవత్సరం అతివృష్టి, మరో ఏట అనావృష్టి పరిస్థితులతో పంట నష్టాలు జరుగుతున్నాయి. మరోవైపు పంటలు పండించేందుకు రైతలకు ఏటా పెట్టుబడుల భారం పెరుగుతోంది. దీనిలో భాగంగా ఒకటికి రెండుసార్లు పంటల సాగుకు తోడు రసాయన ఎరువుల వినియోగంతో పంట పండించేందుకు ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. మరోవైపు చీడపీడలు, రకరకాల పురుగుల బెడద నుంచి పంటలను కాపాడుకునేందుకు మందులకు అదనపు ఖర్చులు చేయాల్సి వస్తోంది.

ఈ విధానాలను అమలు చేస్తే ఖర్చులు ఆదా

బ్యాంకుల నుంచి పంటకు అవసరమయ్యే పూర్తి పెట్టుబడి అందక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. ఈ సంవత్సరం బంగారంపై తనఖా రుణాలను రూ. 2.50 లక్షలకే పరిమితం చేయడం కూడా రైతులను మరింత కష్టాల్లోకి నెట్టేలా ఉంది. రాష్ట్రంలో లక్షల మంది రైతులపై ఏటా పెట్టుబడుల భారం పెరుగుతోంది. అన్నదాతలు ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంట మార్పిడి విధానంపై శ్రద్ధ చూపాలి. తక్కువ ఖర్చులు ఉన్న పంటల వైపు మొగ్గుచూపడమే ఉత్తమమని నిపుణులు అంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు ఏటా జూన్‌లో బదిలీలు ఉంటాయి. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా వివిధ శాఖల్లో పదోన్నతులు, బదిలీలు చేశారు. మరికొందరికి సాధారణ బదిలీలున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న అనేక మంది వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో ఇంట్లో సామగ్రి తరలింపునకు ప్యాకింగ్, రవాణా, ఇతర ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. ఇలా బదిలీపై వెళ్లేవారు కొత్త చోటుకు ముందుగానే వెళ్లి అక్కడి ప్రదేశాన్ని సందర్శించాలి. మనకు అనువైన బడ్జెట్‌లో మంచి సదుపాయాలతో ఉన్న ఇళ్లను చూసుకోవడం ఉత్తమం. ఇద్దరు, ముగ్గురు ఉద్యోగులు కలిసి సామగ్రి రవాణా చేసుకుంటే ఖర్చులు తగ్గుతాయి.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ షురూ


ఏటా మృగశిర కార్తె సందర్భంగా నిర్వహించే చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం హైదరాబాద్?లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రారంభమైంది. బత్తిని సోదరులు అందించే చేప ప్రసాదాన్ని తీసుకుంటే ఉబ్బసం, అస్తమాతో ఇతర రోగాలు నయమవుతాయని ప్రజలు విశ్వసిస్తారు. చేప ప్రసాదం కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి తరలివచ్చారు. నిర్వాహకులు ప్రసాదం పంపిణీ కోసం పలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. పూజాకార్యక్రమం అనంతరం బత్తిని కుటుంబ సభ్యులు చేప ప్రసాదం పంపిణీని ప్రారంభించారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకుని ఈసారి 35 కౌంటర్లను ఏర్పాటు చేశారు. వర్షం వచ్చినట్లయితే సమస్యలు రాకుండా షెడ్లలో చేప ప్రసాదం పంపిణీ చేపట్టనున్నారు.

## సంపాదకీయం

# డిజిటల్‌తో పాటు క్యాష్ ట్రాన్సక్షన్స్

పెద్ద నోట్ల రద్దు తర్వాత దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అయితే చాలామంది ఆర్థికవేత్తలు డిజిటల్ చెల్లింపుల వల్ల నగదు లావాదేవీలు చాలా వరకు తగ్గిపోయాయని.. మామూలు టీ షాప్ నుంచి కార్పొరేట్ హోటల్ వరకు అన్నింట్లోనూ డిజిటల్ విధానంలో చెల్లింపులు జరుగుతున్నాయని చెబుతున్నారు. కానీ డిజిటల్ యుగంలో కూడా పాత పరిస్థితే ఉంది. చదువుతుంటే ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇదే విధంగా ఉంది.ఇప్పటి కాలంలో డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అలాగని నగదు చెల్లింపులు తగ్గుముఖం పట్టలేదు. దేశంలో చలామణి అవుతున్న నగదు లెక్కలు ఇదే విషయాన్ని తేడా తెలియచేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 10 సంవత్సరాల కాలంలో ఇది మూడు రెట్లు పెరిగింది. 2017 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా నగదు చలామణి 13 లక్షల కోట్లు ఉండేది.. 2026 ఆర్థిక సంవత్సరానికి అదేకంగా 41 లక్షల కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో ఏటీఎం నెట్వర్క్ మాత్రం దారుణంగా పడిపోయింది. 2023లో 2.19 లక్షలకు పైగా ఏటీఎం యంత్రాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 2.09 లక్షలకు పడిపోయింది. నగదు ఉపసంహరణలు కూడా 32.6 లక్షల కోట్ల నుంచి 28.6 లక్షల కోట్లకు పడిపోయాయి.ఏటీఎంల సంఖ్య పడిపోవడంతో నగదును ఉపసంహరించుకోవడానికి చాలామంది ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకుల నుంచి ఏటీఎంలోకి వచ్చే నగదు పడిపోయిందని తెలుస్తోంది.. మార్చి, ఏప్రిల్ నెలల్లో.. మన దేశ వ్యాప్తంగా ఏటీఎంలో స్టోర్ చేసేందుకు 94 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. మార్చి నెలలో 61 వేల కోట్లు.. ఏప్రిల్ నెలలో 54 వేల కోట్లు మాత్రమే సమకూర్చారు. ఇక కేంద్రీకృత బ్యాంకు నివేదిక ప్రకారం గడిచిన నెల 22 నాటికి దేశంలో మొత్తం 42.54 లక్షల కోట్ల నగదు చలామణిలో ఉందని తెలుస్తోంది. ఇక ఏటీఎం లావాదేవీలు గత ఏడాదితో పోల్చి చూస్తే 10.4% తగ్గింది.ప్రజలు డిజిటల్ చెల్లింపుల వైపు ఆసక్తి చూపిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం విచిత్రంగా ఉంది. డిజిటల్ తో పాటు నగదు లావాదేవీలు కూడా ప్రజలు నిర్వహిస్తున్నారు. అందువల్ల క్యాష్ స్పెక్యులేషన్ కూడా విపరీతంగా ఉంది. అయితే వచ్చే రోజుల్లో ఇది తగ్గే అవకాశం ఉంటుందా.. పెరుగుతుందా.. అనే విషయాలను ఇప్పుడే చెప్పలేమని ఆర్థిక నిపుణులు అంటున్నారు.రతదేశంలో ప్రస్తుతం నగదు వ్యవహారాలకంటే డిజిటల్ చెల్లింపులే ఎక్కువగా మారాయి. కిరాణం షాపు నుంచి పెద్ద పెద్ద చెల్లింపులు ఆన్ లైన్ లోనే జరుగుతున్నాయి. అయితే డిజిటల్ చెల్లింపులు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, నగదు వినియోగం మాత్రం తగ్గడం లేదని కొన్ని నివేదికలను బట్టి తెలుస్తోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం.. గత పదేళ్లలో చలామణిలో ఉన్న నగదు విలువ దాదాపు మూడు రెట్లు పెరిగింది. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థలో నగదుకు ఎంత ప్రాధాన్యం ఉందో తెలుస్తోంది. ఆర్ బీఐ లెక్కల ప్రకారం 2017 ఆర్థిక సంవత్సరంలో దేశంలో చలామణిలో ఉన్న నగదు విలువ సుమారు రూ. 13 లక్షల కోట్లు. అయితే 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది రూ. 41 లక్షల కోట్లకు చేరింది. యూపీఐ, మొబైల్ వాలెట్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపు పద్ధతులు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ నగదు అవసరం తగ్గకపోవడం విశేషం.ఒకవైపు నగదు చలామణి పెరుగుతుండగా.. మరోవైపు ఎటీఎం నెట్‌వర్క్ క్రమంగా తగ్గుతోంది. 2023లో దేశవ్యాప్తంగా 2.19 లక్షలకు పైగా ఎటీఎంలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య సుమారు 2.09 లక్షలకు పడిపోయింది. బ్యాంకులు నిర్వహణ ఖర్చులు తగ్గించడం, డిజిటల్ లావాదేవీలపై ఎక్కువ దృష్టి పెట్టడం వంటి కారణాలు దీనికి ప్రధానంగా చెప్పబడుతున్నాయి. ఇదే సమయంలో ఎటీఎంల ద్వారా నగదు ఉపసంహరణలు కూడా క్రమంగా తగ్గుతున్నాయి. 2023లో ఎటీఎంల నుంచి సుమారు ?32.6 లక్షల కోట్ల నగదు ఉపసంహరించగా, ప్రస్తుతం అది ?28.6 లక్షల కోట్లకు తగ్గింది. అంటే ప్రజలు నగదును పూర్తిగా వదిలేయకపోయినా, అవసరమైనప్పుడు మాత్రమే తీసుకుంటూ రోజువారీ లావాదేవీలకు డిజిటల్ పద్ధతులను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థమవుతోంది.యూపీఐ విప్లవం భారత ఆర్థిక వ్యవస్థలో పెద్ద మార్పును తీసుకొచ్చింది. చిన్న టీ దుకాణం నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు క్యూ ఆర్ కోడ్ చెల్లింపులు సాధారణమయ్యాయి. దీంతో చిన్న మొత్తాల కోసం లకు వెళ్లాల్సిన అవసరం తగ్గిపోయింది. ఫలితంగా ఎటీఎంల వినియోగం తగ్గినా, అత్యవసర పరిస్థితులు, గ్రామీణ ప్రాంతాలు, చిన్న వ్యాపార లావాదేవీల కోసం నగదు డిమాండ్ మాత్రం కొనసాగుతోంది.

# కృత్రిమ మాయలో మనిషి



'కృత్రిమ మేధ'గా మనం చెప్పుకునే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) 'కపటి' అనే అర్థంలో నిజంగానే కృత్రిమంగా మారి ప్రపంచాన్ని భయపెడుతోంది. తెలుగులో 'నకిలీ తెలివి' లాంటి మాటల్ని వెతుక్కునే లోపలే అది నకిలీ విన్యాసాలలో చిత్రవిచిత్రమైన లోతులు చూస్తోంది. ఒక చేత్తో సానుకూలపు పూల బాణాలనూ, ఇంకోచేత్తో ప్రతికూలపు వాడిబాణాలనూ ప్రయోగిస్తూ జనాన్ని ఏకకాలంలో మోహపారవశ్యంలోనూ, భయవిభ్రమాల్లోనూ ముంచెత్తుతోంది. అనుకూల ఫలితాలపై ఆశపడుతూనే, ప్రతికూల ప్రభావాలనుంచి తప్పించుకునే మార్గాల వేటలో ప్రపంచం తలమునకలవుతోంది. భారత్, చైనా, రష్యా సహా పది దేశాలు సభ్యులుగా ఉన్న 'బ్రిక్స్' కూటమి కృత్రిమ మేధో వినియోగంలో, అభివృద్ధిలో, దానితో ముడిపడిన నైతిక సమస్యల నివారణలో, మేధో హక్కులూ, డేటా పరిరక్షణలో కలసి పనిచేసే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా, సాంస్కృతిక రంగంలో కృత్రిమ మేధో దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరుపుతోంది; ఒక సమావేశానికి ప్రపంచ పురాతన నగరాలలో ఒకటైన వారణాసి వేదిక కాబోతోంది. కృత్రిమ మేధ ఏం చేస్తోందంటే, ఒక సాంకేతిక మహాద్భుతంగా మాయామేయ మాంత్రిక జగత్తును సృష్టిస్తూ పురాణ, ఇతిహాస, జానపద కథల కాలంలోకి తీసుకెడుతోంది. రామాయణంలో భర్త శాపానికి గురై అహల్య శిలగా మారిపోవడం, రాముని పాదాలు తాకగానే పూర్వరూపం తెచ్చుకోవడం గురించి చదివాం; 'జగదేకవీరుని కథ' సినిమాలో జలక్రీడలాడుతున్న దేవకన్యలను చూసిన పాపానికి వారి శాపానికి ఎరై కథానాయకుడు శిలగా మారిపోవడం, ఒక వృద్ధ మహిళ అతనికి శాపవిముక్తి కలిగించడం చూశాం. త్రిశంకుని స్వర్గానికి పంపించే ప్రయత్నంలో అతణ్ణి మధ్యలోనే స్తంభింపజేసి 'త్రిశంకు స్వర్గా'న్ని సృష్టించిన విశ్వామిత్రుని పునఃసృష్టి పాటవాన్ని కథల్లో దర్శించాం. రామాయణంలో ఇంద్రజిత్తు చేసే మబ్బుచాటు మాయావి యుద్ధాన్నీ, మహాభారతంలో సైంధవుని వధ సందర్భంలో కృష్ణుడు చక్రం అడ్డేసి కృత్రిమ సూర్యాస్తమయాన్ని సృష్టించడాన్నీ తిలకించాం. తన అర్ధాంగి పార్వతి అభ్యంగన స్నానానికి వెడుతూ నలుగుపిండి నుంచి సృష్టించి కాపలాపెట్టిన బాలుడు తనను అడ్డగించినందుకు శివుడు ఆగ్రహించి అతని శిరస్సును ఖండించడం; నిజం తెలిసి అతనికి ఏనుగు తలను అతికించి, బతికించడం గురించి విన్నాం. తలలు తీసి తలలు పెట్టడంతో సహా కృత్రిమ మేధ ఇలాంటి చిత్రవిచిత్ర సన్నివేశాలను అవలీలగా సృష్టించగలుగుతోంది. అవి కపటత్వపు అంచులు తాకుతూ ప్రసిద్ధ వ్యక్తుల శీలహననానికి పాల్పడుతూ వివాదాస్పదమవుతున్నాయి; నిజమో, అబద్ధమో తెలియని త్రిశంకు స్థితికి జనాన్ని నెడుతున్నాయి. రాజకీయ నాయకులు, సినీనటులతో సహా ప్రముఖుల రూపాలనూ, గొంతులనూ వాడుకుంటూ అభ్యంతరకర సన్నివేశాలను సృష్టించడం, వారు న్యాయస్థానాలను ఆశ్రయించడం చూస్తున్నాం. పూర్తి సాంకేతిక నైపుణ్యాలూ, సాంకేతికతను బాధ్యతాయుతంగా వాడుకోవాలనే స్పృహ లేనివారికి కూడా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడం వల్ల తలెత్తే ఇలాంటి వైపరీత్యాలతో కూడా పురాణ, ఇతిహాస కథలతో పోలిక కుదరడం మరో వైచిత్రి. ఉదాహరణకు, మహాభారతంలోని అశ్వత్థామతో ముడిపడిన ఒక ఉదంతాన్నే చూస్తే, కురుక్షేత్ర యుద్ధాంతంలో అతను ఉపపాండవులను వధించి పారిపోయినప్పుడు అతణ్ణి పట్టుకోవడానికి భీముడు బయలుదేరి వెడతాడు; అశ్వత్థామ క్రూరుడనీ, చపలచిత్తుడనీ; అతని దగ్గర 'బ్రహ్మశిరోనామక'మనే దివ్యాస్త్రం ఉందనీ, దాని ప్రయోగమే తప్ప ఉపసంహారం అతనికి తెలియదనీ కృష్ణుడు అర్జునుడితో చెప్పి భీముని కాపాడుకోవడానికి తక్షణమే వెళ్ళాలంటాడు; ఊహించినట్టే అశ్వత్థామ దానిని ప్రయోగించడం, ప్రయోగోపసంహారాలు రెండూ తెలిసిన అర్జునుడు అదే అస్త్రంతో దానిని శాంతింపచేయబోవడం చూస్తాం. మనిషి–– తన మేధ సృష్టించిన కృత్రిమ మేధముందు తనే చిత్తవుతున్నాడు. మాంత్రికతనుంచి వాస్తవికతవైపు వెడుతున్న భ్రమలో ఉన్న మనిషిని కృత్రిమ మేధ తిరిగి మాంత్రికతవైపు మళ్ళిస్తూ పైచేయిని చాటుకుంటోంది. తను సృష్టించిన సాంకేతికత చేతిలో తనే ఓడి దిక్కులు చూసే పరిస్థితిని తెచ్చుకోవడం మనిషిని తొలినుంచి వెంటాడుతున్న శాపం.

# ఎన్నికల స్వరూపాన్ని ఎత్తిచూపిన ఏడుకోలల బాయి

ప్రజాస్వామ్యం అనే పదం వినగానే మనసులో ఒక పవిత్రమైన భావన కలుగుతుంది. ప్రజల చేతుల్లో దేశ భవిష్యత్తు ఉండే వ్యవస్థ అది. కానీ కాలం మారినకొద్దీ ఎన్నికల స్వరూపం కూడా మారిపోయింది. ఒకప్పుడు ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన నాయకుల స్థానంలో..ఇప్పుడు అధికారమే లక్ష్యంగా చూసే నేతలు పెరిగిపోయారు. ఎన్నికలు వస్తే చాలు హామీల హోరు, డబ్బు ప్రవాహం, కులమతాల లెక్కలు, ప్రలోభాల రాజకీయాలు మొదలవుతున్నాయి. ప్రజల సమస్యల కంటే గెలుపే ముఖ్యమైపోయిన ఈ పరిస్థితిని చూసిన ప్రతిస్పందనగానే డా.ఏనుగు నరసింహారెడ్డి రచించిన 'ఏడుకోలల బాయి' అనే శతకం రూపుదిద్దుకున్నది. ఈ కృతి కేవలం పద్యాల సమాహారం కాదు. మన సమకాలీన రాజకీయాలపై ఆయన గుండె నుంచి వచ్చిన గట్టి ప్రశ్న. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న వక్రీకరణలు, ఓటర్ల అమాయకత్వం, నాయకుల అవకాశవాదాన్ని పదునైన వ్యంగ్యంతో, తెలంగాణ మట్టివాసనతో కూడిన భాషలో కవి ఆవిష్కరించారు. ఈ శతకంలోని ప్రధాన ఆకర్షణ భాష. సంప్రదాయ పద్యాల్లో కనిపించే భారమైన సంస్కృత ప్రభావం కంటే..ఇందులో ప్రజల నోట వినిపించే మాటలే ఎక్కువ. తెలంగాణ పలుకుబడులు, ఉర్దూ–హిందీ–ఆంగ్ల పదాల మేళవింపు ఈ పద్యాలకు సహజత్వాన్ని తీసుకొచ్చాయి. చదువుతుంటే మన ఊరి చౌరస్తాలో కూర్చొని ఎవరో తమ మనసులోని బాధ చెప్తున్నట్టుగా అనిపిస్తుంది.

కవి చూపించిన రాజకీయ వాస్తవాలు మన రోజువారీ జీవితానికి దగ్గరగా ఉంటాయి. పార్టీలు మారే నాయకులు, టికెట్ల కోసం విలువలు వదిలేసే వ్యక్తులు, ప్రజలను కులమతాల పేరిట విడగొట్టే కుట్రలు, ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే సేవాభావం ఇవన్నీ ఈ కృతిలో అద్దంలా ప్రతిబింబిస్తాయి. అధికారంలోకి రావటానికి ఎలాం టి మార్గమైనాసరే అనుకునే రాజకీయ ధోరణిపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు రచయిత. ఈ శతకం ఓటరుని కూడా ప్రశ్నిస్తుంది. క్షణిక ప్రయోజనాల కోసం ఓటు అమ్ముకోవటం ఎంత ప్రమాదకరమో గుర్తుచేస్తుంది. ఒక ఓటు వెనుక సమాజ భవిష్యత్తు దాగి ఉన్నదని పదేపదే హెచ్చరిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేది నాయకులు కాదు, చైతన్యవంతమైన ఓటరులేనని ఈ కృతి బలంగా చెప్తుంది. సాహిత్యపరంగా కూడా 'ఏడుకోలల బాయి' ప్రత్యేకతను సంపాదించింది. సీసపద్య సంప్రదాయానికి ఆధునిక భావజాలాన్ని జోడిస్తూ ఏనుగు నరసింహారెడ్డి కొత్త ప్రయోగాలు చేశారు. ముఖ్యంగా నాలుగు పాదాల మకుటంతో సాగించిన నిర్మాణం వినూత్నంగా నిలిచింది. వ్యంగ్యం, సామాజిక చైతన్యం, ప్రజా భాష ఈ మూడు కలిసినప్పుడు పద్యం ఎంత శక్తివంతమవుతుందో ఈ శతకం నిరూపిస్తుంది. ఇది కేవలం రాజకీయాలపై విమర్శ మాత్రమే కాదు..మంచి వ్యవస్థ కోసం చేసిన ఆత్మీయ పిలుపు కూడా. ఎన్నికలు మారాలి, నాయకత్వం మారాలి, ముఖ్యంగా ప్రజల ఆలోచనా విధానం మారాలనే ఆకాంక్ష ఈ రచన అంతటా కనిపిస్తుంది. సమాజాన్ని గమనించే కండ్లున్న ప్రతి పాఠకుడిని ఆలోచింపజేసే శక్తి 'ఏడుకోలల బాయి'కి ఉన్నది. ప్రజాస్వామ్యం మీద ప్రేమ ఉన్నవారెవరైనా తప్పక చదవాల్సిన సమకాలీన శతకమిది.

# లద్దాక్‌కు పోటెత్తున్న టూరిస్టులు



వేసవిలో టూరిస్టు ప్రాంతాలు పర్యాటకులతో కళకళలాడుతున్నాయి. అయితే మన దేశంలో అందమైన కశ్మీర్‌లోని పహల్గాంలో గతేడాది జరిగిన ఘటనలో పర్యాటకులు కాస్త తగ్గారు. కానీ కేంద్రం, ఆర్మీ తీసుకున్న రక్షణ చర్యలతో ఈ వేసవిలో లద్దాక్‌కు పర్యాటకులు పోటెత్తుతున్నారు. ఈ మే నెలలో మొత్తం 72,834 మంది పర్యాటకులు లద్దాక్‌ను సందర్శించారు. గత ఏడాది మే నెలలో 32,927 మంది మాత్రమే వచ్చిన విషయాన్ని పోలిస్తే ఇది 121.2% అద్భుత పెరుగుదల. లద్దాక్ టూరిజం చరిత్రలో ఇది ఒక నిజమైన మైలురాయి. జనవరి నుంచి మే వరకు మొత్తం 1,17,546 మంది సందర్శకులు వచ్చారు. గతేఏడాది అదే కాలంతో పోలిస్తే 43.65% వృద్ధి. ఇందులో దేశీయ పర్యాటకుల సంఖ్య 1,10,585 (45.9% పెరుగుదల), విదేశీయులు 6,961 (15.5% పెరుగుదల). లద్దాక్ ఆర్థిక వ్యవస్థలో టూరిజం ఎంత కీలక పాత్ర పోషిస్తోందో స్పష్టంగా చెప్పే సంకేతాలు.లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఈ వృద్ధిని సమర్థించడమే కాకుండా, టూరిజం రంగానికి స్థానికులకు ఉపాధి కల్పించే ముఖ్యమైన ఇంజిన్‌గా అభివర్ణించారు. ఆయన నాయకత్వంలో గత కొన్ని నెలల్లో తీసుకున్న కీలక నిర్ణయాలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి. హోటల్స్, హోమ్‌స్టేలు, టూర్ ఆపరేటర్ల కోసం ఏకీకృత, సరళీకృత రిజిస్ట్రేషన్ విధానం, టూరిజం యూనిట్లకు "ఇండస్ట్రీ" స్టేటస్ ఇవ్వడం కాంప్లయన్స్ భారం తగ్గించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రోత్సహించాయిఈ సంస్కరణలు స్థానిక యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాయి. హోమ్‌స్టేలు, ట్రాన్స్‌పోర్ట్, హ్యాండిక్రాఫ్ట్, ఫుడ్ అండ్ బెవరేజెస్ రంగాల్లో ఉపాధి పెరిగింది. మెరుగైన రోడ్డు కనెక్టివిటీ, ఎక్కువ విమాన సర్వీసులు, సోషల్ మీడియా ద్వారా లద్దాక్ సౌందర్యం వైరల్ కావడం, పోస్ట్?పాండమిక్ ట్రావెల్ బూమ్ ఈ సీజన్‌ను రికార్డు స్థాయికి తీసుకెళ్లాయి. ప్రత్యేకించి మే నెలలో రోడ్లు తెరవడం, అనుకూల వాతావరణం, పర్వతాలు, సరస్సులు, మఠాలు, అడ్వెంచర్ యాత్రలు కలిపి ఒక అద్భుతమైన అనుభవాన్ని అందిస్తున్నాయి. ఈ అపూర్వ వృద్ధి ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నప్పటికీ, లద్దాక్ పర్యావరణ సున్నితత్వాన్ని మరచిపోకూడదు. ఇప్పటికే పాపులర్ స్పాట్లైన పాంగాంగ్ లేక్, నుబ్రా వ్యాలీ, లే?మనాలి హైవేల్లో క్రౌడింగ్, వాస్తే మేనేజ్‌మెంట్, నీటి కొరత, వాహనాల నుంచి వచ్చే కాలుష్యం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. లద్దాక్ ఒక ఫ్రాజైల్ ఎకోసిస్టమ్. ఇక్కడ టూరిజం వృద్ధి చెందాలంటే అది సస్టైనబుల్, రెస్పాన్సిబుల్ టూరిజంగా మాత్రమే ఉండాలి. ప్రభుత్వం, స్థానికులు, టూరిజం స్టేక్‌హోల్డర్లు కలిసి పనిచేసి, క్యాపాసిటీ బిల్డింగ్, ఆఫ్?సీజన్ టూరిజం ప్రోత్సాహం, ఎకో?టూరిజం, వేస్ట్ మేనేజ్‌మెంట్, కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గించడం వంటి వ్యూహాలను అమలు చేయాలి.లద్దాక్ టూరిజం ప్రస్తుతం చూస్తున్న ఈ బూమ్ ఒక అపూర్వ అవకాశం. సరైన ప్రణాళిక, స్థానికుల పాల్గొన్నత, పర్యావరణ సంరక్షణతో కూడిన విధానాలతో ఈ వృద్ధిని మరింత స్థిరంగా, అర్థవంతంగా మార్చుకోవాలి. లద్దాక్ కేవలం ఒక టూరిస్ట్ డెస్టినేషన్ కాదు.. ఇది ఒక ప్రత్యేకమైన జీవన విధానం, సంస్కృతి, ప్రకృతి. దానిని కాపాడుకుంటూ అభివృద్ధి చేయడమే నిజమైన విజయం.

# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో చేప ప్రసాదం పంపిణీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సీపీ వీసీ సజ్జనర్.





**నాంపల్లి,హైదరాబాద్,జూన్08(సూర్యరేఖ)** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన భద్రతా ఏర్పాట్లను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన క్యూలైన్లు,కౌంటర్లు,మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరును ఆయన నిశితంగా పరిశీలించి,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఏర్పాట్ల పరిశీలన అనంతరం హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ మీడియాతో మాట్లాడుతూ...సోమవారం రాత్రి 9గంటల నుంచి ప్రారంభం కానున్న ఈ చేపమందు పంపిణీ కోసం బత్తిన కుటుంబ సభ్యులు,రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశాయన్నారు.దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఇప్పటికే దాదాపు 25వేల మందికి పైగా ప్రజలు ఈ ప్రసాదం కోసం ఇక్కడికి చేరుకున్నారన్నారు.చేపప్రసాద పంపిణీ ప్రశాంతవాతావరణంలో జరిగేందుకు వీలుగా దాదాపు1000మందితో ఇక్కడ బందోబస్తును ఏర్పాటు చేశాంమని,ఎలాంటి దొంగతనాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రైమ్ పార్టీలతో పాటు షీ టీమ్స్,టాస్కోర్స్ సిబ్బంది కూడా విధుల్లో ఉంటారని తెలిపారు.వేర్వేరు రాష్ట్రాల నుంచి వచ్చిన వారి సౌకర్యార్థం పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తెలుగుతో పాటు ఒరియా,కన్నడ, మరాఠీ,గుజరాతీ వంటి వివిధ భాషల్లో అనౌన్స్మెంట్స్ చేయడం జరుగుతందని, రద్దీ వల్ల స్థానిక ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన మార్పులు చేశామన్నారు.అత్యవసర వైద్య సేవల కోసం ప్రత్యేకంగా మెడికల్ టీమ్స్,ఐదు కంబులెన్సులను అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని,స్థానికంగా ఉండే ప్రజలు రద్దీని దృష్టిలో ఉంచుకుని రేపు రావాలని కోరారు. తగినంత మొత్తంలో చేప ప్రసాదం అందుబాటులో ఉన్నందున ప్రసాదం దొరుకు తుందో లేదోనని ,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎలాంటి అపోహలు, పుకా ర్లను నమ్మవద్దని కోరారు. ప్రజలందరూ ప్రశాంతంగా ఉంటూ చేపప్రసాద పంపిణీకి రాష్ట్ర ప్రభు త్వానికి, పోలీసులకు సహకరించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో సీపీతో పాటు అదనపు సీపీ లాఅండ్ ఆర్డర్ తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ ట్రాఫిక్ డి.జోయల్ డేవిస్,ఆర్.వెంకటేశ్వర్లు డిసిపి సి.ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్,గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్, కాజల్,డిసిపి ట్రాఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పోషకాహారం, విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన..

**మందమర్రి,జూన్08(సూర్యరేఖ)** మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు పోషకాహారం,సమతుల్య ఆహారం ప్రాముఖ్యతతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల విలువ ఆధారిత తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హోం సైన్స్ శాస్త్రవేత్త డా.గెడ్డం ప్రియసుగంధి ముఖ్యవక్తగా పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆరోగ్యకరమైన జీవనానికి రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు,పప్పుధాన్యాలు,చిరుధాన్యాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.అలాగే ఇంటి పరిసరాల్లో పోషకాహార తోటలు ఏర్పాటు చేసుకుంటే తాజా కూరగాయలు,ఆకుకూరలు సులభంగా లభిస్తాయని పేర్కొన్నారు .రైతులు పండించే పంటలకు విలువ జోడించడం ద్వారా ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవచ్చని ఆమె సూచించారు. ముఖ్యంగా మామిడి, టమాటా వంటి పంటలతో జామ్,జ్యూస్,పల్ప్,పికిల్స్, సాస్,కెచప్, ప్యూరీ వంటి ఉత్పత్తులు తయారు చేసి మార్కెట్లో విక్రయిస్తే అదనపు లాభాలు



పొందవచ్చని వివరించారు. గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు,వృద్ధులు సమతుల్య ఆహారం తీసుకోవడం అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి,సర్పంచ్ బచ్చలి రాములు, పంచాయతీ కార్యదర్శి సవ్యతో పాటు వ్యవసాయశాఖ అధికారులు ,రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో మందమర్రి సాహితీవేత్తకు సత్కారం..




**మందమర్రి,జూన్08(సూర్యరేఖ)** రాజమహేంద్రవరం వేదికగా జూన్ 6,7తేదీల్లో జరిగిన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన ప్రముఖసాహి తీవేత్త,సింగరేణి కాలరీస్ పాఠశాల కళ్యాణిఖని సీనియర్ హిందీ పండితులు విద్యాసాగర్ జామి ప్రసాదరావు జాతీయ సమన్వయకర్తగా పాల్గొని ప్రత్యేక గుర్తింపు పొందారు.చైతన్య సారస్వత పరిషత్,శ్రీశ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అంతర్జాతీయ స్థాయి సాహిత్య మహాసభలు దేశ విదేశాల నుంచి వచ్చిన కవులు,రచయితలు, సాహిత్యాభిమానులతో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ జామి ప్రసాదరావు రచించిన పలు విద్యా,సాహిత్య సంబంధిత గ్రంథాలను వేదికపై ఆవిష్కరిం చారు. తెలుగు భాషా అభివృద్ధి,సాహిత్య వికాసానికి ఆయన అందిస్తున్న విశేష సేవలను గుర్తించిన మహాసభల నిర్వాహకులు,ప్రముఖ సాహితీవేత్తలు ఆయనను శాలువా,మెమెంటో, ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయి వేదికపై మందమర్రి ప్రాంతానికి చెందిన సాహితీవేత్తకు ఈ గౌరవం దక్కడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా ఆయనకు సాహిత్య,విద్యావేత్తలు,మిత్రులు,శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## ప్రజాపాలన--ప్రగతిప్రణాళికలో భాగంగా వార్డు సభలు..



**మందమర్రి,జూన్08(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా,మంత్రివర్యులు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట్ స్వామి,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ సూచన మేరకు సోమవారం మందమర్రి మార్కెట్ కటిక దుకాణాల ప్రాంగణంలో 14వ,17వ వార్డుల సమిష్టి వార్డు సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హాజరైన మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరై మాట్లాడుతూ... పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్లు,డ్రైనేజీలు,వీధి దీపాలు,పెన్షన్లు వంటి వార్డు స్థాయి సమస్యలను ఈ సభల ద్వారా నేరుగా గుర్తించి తక్షణ పరిష్కారం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పాలనలో పట్టణంలోని పలు వార్డుల్లో రోడ్లు,డ్రైనేజీల అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు.ప్రతి సమస్యను మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు ఇన్చార్జిలు నెరువట్ల శ్రీనివాస్,ఎం.డి.ఇషాక్,రాయబారపు కిరణ్, బియ్యపు రవికిరణ్, బత్తుల సతీష్,గట్ల సారంగపాణి, అలాగే 17వ వార్డు ఇన్చార్జి కనకం రాజు, విద్యాసాగర్ సాయికిరణ్,ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ 14వ వార్డులో గ్రామసభ..



**ఖమ్మం,జూన్08(సూర్యరేఖ)**99 రోజుల ప్రణాళికలో భాగంగా వర్షా కాలం దృశ్య సీజన్ల వ్యాధులు ప్రజలకు ప్రాబ్లకూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియ చేస్తూ వార్డు కౌన్సిలర్ రేష్మ ఇంతియాజ్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రిష్మా మాట్లాడుతూ...సిసిరోడ్ల, డ్రైనేజీ నిర్మాణం త్వరగా పూర్తి చేసే దిశగా చర్యలు చేపడతామని తీర్మానించారు.ఏఎన్ఎం రజిని సీజనల్ వ్యాధుల గురించి,కాన్పులు,వ్యాక్సిన్ ల గురించి తగు సూచనలు తెలియజేశారు.వార్డు ఆఫీసర్ సుధారాణి మాట్లాడుతూ... మంచినీటి, డ్రైనేజీ,సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల,పెన్షన్ దారులు గురించి చర్చించారు, అర్హులైన ప్రతి పేదవాడికి ప్రతి పథకం వర్తించేలా పని చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో12వ వార్డు కౌన్సిలర్ ఇస్మాయిల్,మద్దిబోయిన నాగరాజు,ఏనుముల సాయి ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డు ఆఫీసర్ సుధారాణి,బిల్ కలెక్టర్ జగతి,అంగనవాడి ఆశా వర్కర్లు,మున్సిపాలిటీ అధికారులు,14వ వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ముత్యాల భాస్కర్ ఎమ్మెల్యేకు వినతి..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్08(సూర్యరేఖ)** కార్వాన్ లోని ప్రభుత్వ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరుతూ కార్వాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్ బృందం టోలిచౌకిలోని కార్వాన్ నియోజకవర్గం ఏఐఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ముత్యాల భాస్కర్ మాట్లాడుతూ...కార్వాన్ లో అభివృద్ధి పనులలో భాగంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరడం జరిగిందన్నారు,గత కొంత కాలంగా తాగు నీటి సరఫరాలో సమయపాలనలో జాప్యం,లో ప్రెషర్ తో తగు నీరు సరఫరా జరుగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నామని తెలిపారు.ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు వడిచర్ల రమేష్,తుమ్మ సంతోష్,లు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ఆర్డిఓగా డి.శ్రీధర్ బాధ్యతల స్వీకరణ..



**రాజేంద్రనగర్,జూన్08(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ ఆర్డిఓగా డి.శ్రీధర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఆర్డిఓ వెంకట్ రెడ్డి పదోన్నతి పొంది బదిలీ అయ్యారు .హైదరాబాద్ కలెక్టరేట్,లో లా ఆఫీసర్ గా పని చేస్తున్న డి.శ్రీధర్ బదిలీపై రాజేంద్రనగర్ ఆర్డిఓగా వచ్చారు. ఈ సందర్భంగా డి.శ్రీధర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు పనిచేస్తారన్నారు.అధికారులు, సిబ్బంది ప్రజలు సమన్వయ ంతో ముందుకు వెళ్తామన్నారు.

## బాల్క సుమన్ అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ నాయకుల ఆందోళన..




**చెన్నూర్,జూన్08(సూర్యరేఖ)** బాల్క సుమన్ అరెస్టును ఖండిస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేయడం అన్యాయమని కోటపల్లి మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు ఆసంపెల్లి సంపత్ కుమార్ అన్నారు.రాజకీయ కక్ష సాధింపు ధోరణితోనే బాల్కసుమన్‌ను జైలుకు పంపారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన నాయకులపై కేసులు నమోదు చేసి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పడం దురదృష్టకరమని పేర్కొన్నారు.అధికార పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై చర్యలు ఉండవని, ప్రతిపక్ష నాయకులపై మాత్రం కఠిన చర్యలు తీసుకోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల పీఏసీఎస్ చైర్మన్ సాంబగౌడ్,మండల నాయకులు కొట్టె నారాయణ,రాళ్లబండి శ్యామ్,సోషల్ మీడియా విభాగం నాయకుడు కామెర పవన్ కుమార్, చకినారపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృగశిర కార్తి సందర్భంగా చేపలకు ఫుల్ డిమాండ్..






**నిజాంపేట,జూన్08(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం మృగశిర కార్తి సందర్భంగా చేపలకు డిమాండ్ పెరిగింది.కిలో కొరమిన్ ధర 800,బంగారు తీగ,రవాట చేపల కిలోధర 200నుండి 250 పలికాయి. మృగశిర కార్తి రోజు చేపలు తినడం వెనకటి పెద్దల నుండి వస్తున్న ఆనవాయితీ కావడంతో మార్కెట్లో చేపలను డిమాండ్ తో విక్రయిస్తున్నారు.ధరలు మండుతున్న ప్రజలు మాత్రం వెనక్కి తగ్గేది లేదంటూ చేపలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు.చేపల మార్కెట్ వద్ద జనంతో సందడిగా మారింది.తొలకరి జల్లుల పలకరింపుతో పుడమి పులకరించేలా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు వృద్ధి చెందాలని అన్నదాతల ఇంట్లో సిరులు పండాలని కోరుకునేదే మృగశిర కార్తి యొక్క ముఖ్య విశిష్టత అంటారు.ఈ కార్యక్రమంలో బెస్తకులస్తులు నర్సింలు, నగేష్,ఎల్లం శివకుమార్,శేఖర్,సాయిలు,స్వామి,తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి "అభివృద్ధి మార్క్" పై సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు.



**ఉప్పల్,జూన్08(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ గా మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి రెండు పర్యాయాలు చేశారు. రెండు సార్లు కార్పొరేటర్ గా ప్రజల మద్దతుతో భారీ మెజారిటీతో విజయం సాధించారు.డివిజన్ ప్రజల రుణం తీర్చుకునేందుకు అభివృద్ధి,సంక్షేమం కోసం నిర్విరామంగా శ్రమించారు.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా వందలాది కోట్ల రూపాయల నిధులను కొట్లాడి తెచ్చి ఉప్పల్ ను అభివృద్ధి చేశారు.నాడు మల్కాజిగిరి ఎంపీగా,నేడు రాష్ట్ర సీఎంగా రేవంత్ రెడ్డి ఇదంతా ప్రత్యక్షంగా చూశారు.ఉప్పల్ భగాయత్ లో ఆదివారం జరిగిన ఎంఎంసి కార్యాలయం,ఉప్పల్ ఏరియా ఆసుపత్రి భవనాల నిర్మాణానికి భూమి పూజ,తర్వాత జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.ఉప్పల్ కార్పొరేటర్ గా రజితమ్మ చాలా బాగా చేశారంటూ ప్రశంసించారు. అత్యధికంగా నిధులు తెచ్చి ఉప్పల్ ను అభివృద్ధి చేశారని అభినందించారు. ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి "అభివృద్ధి మార్క్"పై సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలతో ముంచెత్తారు.

## సింగరేణి పాఠశాలలో ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం..




**మందమర్రి,జూన్08 (సూర్యరేఖ)** ఏరియా లోని సింగరేణి పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్1 నుండి జూన్ 30వ తారీఖు వరకు ప్రవేశాలు నిర్వహించన్నామని ఆయన వెల్లడించారు.పాఠశాల గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారని ఆయన పేర్కొన్నారు. 555/600 మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులు పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని, అలాగే 500కు పైగా మార్కులు సాధించిన 10మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నట్లు ఆయన వివరించారు.డిజిటల్ తరగతి గదులు, ఆధునిక సైన్స్ ప్రయోగశాలలు ,గ్రంథాలయ సౌకర్యాలు వంటి మౌలిక వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ,సహపాఠ్య కార్యకలాపాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.అవసరమైన ధృవపత్రాలతో పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించి జూన్ 30,2026లోపు ప్రవేశాలను ఖరారు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం విజ్ఞప్తి చేశారు

## జనగణపై సమీక్ష సమావేశం..




**నిజాంపేట,జూన్8(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని పీఎంశ్రీ హైస్కూల్లో జనగణన సర్వేలో భాగంగా అధికారులచే సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా జనగణన సర్వే పురోగతిపై సర్వే అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. త్వరలో గృహ గణన సర్వే చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఆ కార్యక్ర మంపై అధికారులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,సీనియర్ అసిస్టెంట్ రమేష్, రామ్మోహన్ శర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమైక్య భవనాలకు భూమిపూజ..



**నిజాంపేట,జూన్08(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం మహిళ గ్రామ సమాఖ్య భవనాలకు ఎంపీడీవో రాజిరెడ్డి,ఏపీఎం అశోక్,గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం,ల ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్ర మం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.గ్రామంలో 2మహిళా సమైక్య భవనాల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి,ఉపసర్పంచ్ మహేందర్,పంచాయతి రాజ్ ఏఈ శరత్ పవన్,ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి,మధు,వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్లు, గ్రామసమైక్య మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య..




**కంగ్టి,జూన్08(సూర్యరేఖ)**ప్రభుత్వ పాఠశాలల్లోనే ననిమిన విద్య అందించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు సంగ్ శెట్టి అన్నారు.సోమవారం కంగ్టి మండల దెగుల్ వాడి గ్రామంలో పాఠశాల నుంచి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలన్నారు.సన్న బియ్యంతో భోజనం,రెండు స్కూల్ యూనిఫారాలు ఉచితంగా పాఠ్య,నోటు పుస్తకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మయ్య,పాల్ సుందర్ రాజ్, అనిత,రేణుక,కార్యదర్శి నవీన్ కుమార్,విద్యార్థులు ఉన్నారు.

## మల్లికార్జుననగర్ మల్లన్న బస్తీలో ఘనంగా హిందూ సమ్మేళనం..




**ఉప్పల్,జూన్08(సూర్యరేఖ)**చిల్కానగర్ మల్లికార్జున్ నగర్ కాలనీ ,మల్లన్నబస్తీలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది.హిందూ సమ్మేళన నిర్వహణ సమితి మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షులు చింతపట్ల బ్రహ్మచారి,చిల్కానగర్ శాఖ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ సంగిస్వామి యాదవ్,సబ్బాని సత్యనారాయణ,ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా వెల్దాడ రాఘవేంద్ర శర్మ,ముఖ్యవక్తగా వడ్లూరి ఆంజనేయ రాజు పాల్గొన్నారు.దేశభక్తితో పాటు దైవభక్తి సనాతన ధర్మం యొక్క విశిష్టతను హిందువుల ఐక్యత గురించి ఆధ్యాత్మిక భావాలను పెంచుకొని సమాజం యొక్క శ్రేయస్సు కోసమో పని చేయాలని హిందూ సమాజం చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భరతనాట్యం,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది,మల్లికార్జున్ నగర్ కాలనీ మల్లన్న బస్తీ, చిల్కానగర్ నాయకులు కార్యకర్తలు అందరి సహాయ సహకారాలతోటి విజయవంతం చేయడం జరిగింది.కార్యక్రమం అనంతరం అల్పాహార వితరణ జరిగింది.

## 99రోజుల పల్లె ప్రగతి ప్రణాళికలో భాగంగా 20 వార్డులో గ్రామసభ..

డ్రైనేజీపై తాగునీటి ట్యాంకుల శుభ్రతపై రభస



**ఖమ్మం,జూన్08(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 20వ వార్డులో కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది.గ్రామ సభ ముఖ్యఉద్దేశం రానున్న వర్షాకాలం దృశ్య సిజనల్ వ్యాధులు ప్రబలకుండా,ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రెండో విడత ఇందిరమ్మ కమిటీలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని,న్యాయం చేయాలని మున్సిపల్ కమిషనర్, మరియు వార్డు కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు అడిగారు.ఈ సందర్బంగా గోపాలకుంట నివాసి బొడ్డు తిరుపతిరావు మాట్లాడుతూ.. .గోపాలకుంట డౌన్ లో ఉండటం వలన మురికి నీరు,డ్రైనేజీ నీరు పెద్ద వర్షం వస్తే ఎడ్లలోకి వస్తున్నాయి.కావున డ్రైనేజీ వ్యవస్థను ప్రతిష్టంగా నిర్మించాలని, మంచి నీటి ట్యాంకులు మున్సిపాలిటీ సిబ్బంది సుబ్రం చేయటం లేదని ఈ సమావేశంలో తెలియజేశారు.కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ... గోపాలకుంట సమస్యలు కూడా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బాగాశీ నీరజ ప్రభాకర్ చౌదరి,మండల అధ్యక్షులు పోట్రూ అర్జున్ రావు,టౌన్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్,మూడో నెంబర్ వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి,16 వార్డు కౌన్సిలర్ ఉబ్బర రాంబాబు, వార్డు అధికారి సాధన,ఏఎన్ఎం రజిని, సిడిపిఓ, ఎప్మా నాగమణి,శీలం కృష్ణారెడ్డి,యాస శ్రీకాంత్, అంగన్వాడి ఆశా వర్కర్లు,వార్డు సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## గ్రామసభలలో వర్షాకాలం పారిశుద్ధ్య పనులపై దృష్టి..




**నిజాంపేట,జూన్08(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల, కల్వకుంట, రజాక్‌పల్లి,నందగోకుల్ గ్రామాల్లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా చివరి రోజు గ్రామసభలు నిర్వహించారు.వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో మురుగు కాలువలను పరిశుభ్రంగా ఉంచేందుకు తీర్మానం చేశారు.అలాగే తడి చెత్త, పొడి చెత్త,హానికర చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,ఏపీఎం అశోక్,సర్పంచులు మంగిలిపల్లి మంజుల రమేష్, కనకరాజు,అందే కొండల్ రెడ్డి,భానుప్రకాష్ రెడ్డి,కార్యదర్శులు ప్రశాంత్ గౌడ్,భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు,ఆశావర్కర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా..

12వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరిస్వామి




**కామారెడ్డి,జూన్08(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో సోమవారం ఉదయ 8గంటలకు మున్నూరుకాపు సంఘంలో 12వ వార్డు సభ నిర్వహించారు.ఈసభలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్, 12వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరిస్వామి పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తడి చెత్త,పొడి చెత్త వేరు చేయడం,ఇంకుడు గుంత, డ్రైనేజీ,పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల స్వీకరణ,వార్డు సమస్యలపై చర్చించడం జరిగిందని,ఈ సమస్యలపై పరిష్కారానికి 12వ వార్డు కౌన్సిలర్ గా తనవంతు కృషి చేస్తానని కాసర్ల గోదావరి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కాసర్ల గోదావరిస్వామి,మున్సిపల్ కమిషనర్ పర్వతాలు,వార్డు సూపర్వైజర్ లలిత,వార్డు ఆఫీసర్ వినయ్ కుమార్,మాజీ కౌన్సిలర్ పోలీస్ కృష్ణాజిరావు,ఆశా వర్కర్లు,డ్వాక్రా సంఘం లీడర్లు, మున్సిపల్ సిబ్బంది,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం..

సర్పంచ్ సారంగి అనూష



**కంగ్టి,జూన్08(సూర్యరేఖ)**పరిసరాల పరిశుభ్రత ఉంచినప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్ అన్నారు.సోమవారం కంగ్టి మండల ముర్కుంజాల్ గ్రామంలో 99రోజుల ప్రజా పాలన-ప్రగతిప్రణాళిక గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ పారబోయకుండా బాధ్యతగా చెత్తబుట్టల్లోనే వేయాలన్నారు.త్రాగునీటి బోర్లు,మురుగు కాలువల వద్ద నిలువ నీరు లేకుండా నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నవ్యత, ఉపసర్పంచ్ విజయ్ పాటిల్,గ్రామ పెద్దలు,యువజన సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ వినతి

**మంచిర్యాల,జూన్08(సూర్యరేఖ)** వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్యసూచన మేరకు సోమవారం ఈ వినతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజెఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు,ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యగౌడ్,లు మాట్లాడుతూ...సమాజానికి నిజాలను చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ,వారి కుటుంబాలు ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యాఖర్చులు భారీగా పెరగడంతో పిల్లల ఉన్నత విద్య భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు,వృత్తి విద్యా సంస్థల్లో ఫీజులు అధికంగా ఉండటంతో మధ్యతరగతి జర్నలిస్టు కుటుంబాలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమ పథకాలతో పాటు వారి పిల్లల విద్యకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని వారు కోరారు.వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థల్లో కనీసం 50శాతం ఫీజు రాయితీతో పాటు ఉన్నత,సాంకేతిక,వృత్తి విద్యా కోర్సుల్లో ప్రత్యేక కోటా, స్కాలర్‌షిప్‌లు అమలు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఈ అంశాన్ని పరిశీలించి ప్రభుత్వ దృష్టికి



తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జి మడ్డి వేణుగోపాల్ గౌడ్,దూడ సందీప్,వలస మణిరాజ ్,ప్రవీణ్,సతీష్, రాజేష్, ప్రభాకర్,అమీన్, సుధీర్, రాజశేఖర్‌తో పాటు జిల్లా,మండల స్థాయి నాయకులు,వర్కింగ్ జర్నలిస్టులు ,మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం..

వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి..
వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి..
మరిపెడ ఎంపీఓ సోమ్లాల్ నాయక్
రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలి..
మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్





**మరిపెడ,జూన్08(సూర్యరేఖ)** గ్రామస్తుల చురుకైన భాగస్వామ్యం, సహకారంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మరిపెడ మండల ఎంపీఓ సోమ్లాల్ నాయక్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మరిపెడ మండలంలోని ఉల్లేపెల్లి,లూనావత్ తండా,భూక్యాతండా గ్రామపంచాయతీల్లో సోమవారం గ్రామసభలు నిర్వహించారు.ఉల్లేపెల్లి గ్రామంలో సర్పంచ్ నవిలే కళమ్మ వెంకన్న,లూనావత్ తండాలో సర్పంచ్ లూనావత్ సోనియా వెంకన్న నాయక్,భూక్యాతండాలో సర్పంచ్ బోడ మాంగిని శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన గ్రామసభల్లో ఎంపీఓ సోమ్లాల్ నాయక్,మండల వ్యవసాయ అధికారి వీరాసింగ్ పాల్గొని గ్రామస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీఓ సోమ్లాల్ నాయక్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు.గ్రామసభలు ప్రజాస్వామ్యానికి పునాది వంటివని,గ్రామాల అవసరాలు,సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల అభిప్రాయాలతో రూపొందించబడాలని పేర్కొన్నారు .గ్రామాల్లో తడి,పొడి చెత్తను వేరు చేసి నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు.అలాగే గ్రామాల్లో తాగునీటి సరఫరా,విద్యుత్ సమస్యలు,మహిళా మరియు శిశు సంక్షేమ పథకాలు,ఓటరు నమోదు,ఓటరు జాబితా సవరణ ప్రక్రియలపై గ్రామస్తులకు వివరించారు.గ్రామాల్లో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.అనంతరం వ్యవసాయ అధికారి వీరాసింగ్ మాట్లాడుతూ...రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. నానో యూరియా,డీఏపీ వంటి ఎరువుల సమర్థ వినియోగంపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు.గ్రామస్తుల సందేహాలను నివృత్తి చేస్తూ అధికారులు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులు,గ్రామ కార్యదర్శులు,ఐబీ ఏఈ శ్రీకాంత్,ఏఈఓ అనూష,జీపీఓ,ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం కీలకం..

కమిషనర్ తన్నీరు రమేష్

**బెల్లంపల్లి,జూన్08(సూర్యరేఖ)**ప్రజాపాలన--99రోజుల ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 06,21, 26,30,33 వార్డుల్లో సోమవారం వార్డు సభలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు,రమేష్,ఏసీపి రవికుమార్,వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు,రూరల్ సీఐ అనుక్,ఎస్సై కిరణ్ కుమార్,సంబంధిత వార్డుల కౌన్సిలర్లు, అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ తన్నీరు రమేష్ మాట్లాడుతూ...పట్టణ పరిశుభ్రత,పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు.ప్రతి ఇంటిలో ఉత్పత్తి అయ్యే చెత్తను తడి,పొడి,పారిశుద్ధ్య,హానికారక చెత్తగా నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని,ప్లాస్టిక్ వ్యర్థాలు పూర్తిగా కుళ్లిపోవడానికి వందల సంవత్సరాలు పడుతాయని వివరించారు.అనంతరం సీఐ అనుక్,ఎస్సై కిరణ్ కుమార్ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు.ప్రజల సహకారంతో పరిశుభ్రమైన,హరిత బెల్లంపల్లి నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.





## ఉప్పల్ ఎమ్మెల్యేలు కలిసిన లక్ష్మీప్రైడ్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు..



**ఉప్పల్,జూన్08(సూర్యరేఖ)**చర్లపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీప్రైడ్ కాలనీ నూతన కార్యవర్గం సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ నూతన కమిటీని పరిచయం చేశారు.ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించారు.ఇటీవల నిర్వహించిన సమావేశంలో కాలనీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కె.గోవర్ధన్ రెడ్డి,ఉపాధ్యక్షుడు పి.యుగంధర్ గౌడ్,జాయింట్ కార్యదర్శి లింగా సంతోష్ గుప్త,కోశాధికారి పి. నర్సింహా రెడ్డి.ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి.హరీష్ రెడ్డి,కె.మల్లారెడ్డిడి.మల్లేష్,కె.రామ్మోహన్,పి.భరత్ రెడ్డి,ఆర్.జంగారెడ్డి పాల్గొని ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారుఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆశీర్వాదాలు తీసుకుని,కాలనీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్,డప్పు గిరిబాబు,గంప కృష్ణ, తగితతులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ సమావేశాల గోడ ప్రతుల ఆవిష్కరణ..

14వ తేదీ సభ విజయవంతానికి సిఐటియు పిలుపు



**మందమర్రి,జూన్08(సూర్యరేఖ)**ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ(ఏఐసిడబ్ల్యుఎఫ్) సమావేశాల గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం కాసిపేట--1గనిపై సిఐటియు బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా బొగ్గు రంగం ప్రైవేటీకరణ దిశగా వెళ్లే ప్రమాదం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలైన కోల్ ఇండియా లిమిటెడ్,సింగరేణి కాలరీస్ సంస్థలను బలహీనపరిచే విధంగా విధానాలు కొనసాగుతున్నాయని ఆయన విమర్శించారు.లేబర్ కోడ్స్ పేరుతో కార్మికుల హక్కులను తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపిస్తూ, బొగ్గు పరిశ్రమను కాపాడుకోవడానికి భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈనెల13,14తేదీల్లో గోదావరిఖనిలో జరగనున్న సమావేశాలకు దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యనాయకులు హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ నాగవెల్లి శ్రీధర్,దెబ్బటి శ్రీనివాస్,లింగాల సత్యనారాయణ,జుట్టు అజయ్,గజ్జల సత్యనారాయణ,లవన్ కుమార్,శ్రావణ్ కుమార్, ఎన్.రాజశేఖర్,కె. రాజశేఖర్,ఘంటా శ్రీనివాస్,జి. వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి దశ అవతారాల ఫొటో ఫ్రేమ్ ను బహుకరించిన

ములుకలపల్లి రాజేష్ ముదిరాజ్



**ఉప్పల్,జూన్08 (సూర్యరేఖ)**ఉప్పల్ బగాయత్ పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ దశ అవతారాల ఫోటో ఫ్రేమ్ ని బహూకరించాడు.పరిచయ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ను సీఎం రేవంత్ రెడ్డికి పరిచయం చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ను అభినందించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రోత్సహించారు. పార్టీలో పని చేసే వారికి రాబోయే రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.రాజేష్ ముదిరాజ్ లాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీకి చాలా అవసరం అని పరమేశ్వర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..




దంటకుంటతండా సర్పంచ్ గుగులోత్ అరుణ సోమా నాయక్

**మరిపెడ,జూన్08(సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ గుగులోత్ అరుణ సోమానాయక్ అన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం దంటకుంట తండా గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గుగులోత్ అరుణ సోమానాయక్ అధ్యక్షతన జరిగిన సభలో మొక్కల పెంపకం,ప్లాస్టిక్ నిషేధం,పరిసరాల పరిశుభ్రత,పారిశుద్ధ్యం,పంట మార్పిడి,ఫార్మర్ రిజిస్ట్రేషన్, పచ్చిరొట్ట విత్తనాల సాగు,విద్యుత్ సమస్యలు,ఇంకుడు గుంతలు, విద్య,వైద్యం,తడి,పొడి వ్యర్థాల నిర్వహణపై,రానున్న వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ సోమా మాట్లాడుతూ...గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యమని,అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి గ్రామసభ చక్కని వేదిక అని పేర్కొన్నారు.గ్రామ సభలో ప్రస్తావించిన ప్రతి అంశాన్ని పరిశీలించి,దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.రానున్న వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,సీజన్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటించాల న్నారు.రానున్న వర్షాకాలం నేపథ్యంలో వీధుల్లో చెత్త వేయవద్దు అన్నారు. తడి,పొడి చెత్తను వేరుచేసి చెత్త బండిలో వేయాలని కోరారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని,గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ అరుణ సోమా నాయక్ తెలిపారు.అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉష,ఏఈఓ అనూష, జీపీఓ,వార్డుసభ్యులు,కార్యదర్శి,అంగన్వాడి టీచర్స్,ఆశా కార్యకర్తలు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి..



**మందమర్రి,జూన్08(సూర్యరేఖ)** వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం పట్టణ పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే వికలాంగులు,వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,చేనేత కార్మికులు, గీత కార్మికులు తదితరులు ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. వికలాంగులకు పెన్షన్‌ను రూ.6,000కు పెంచాలని, వృద్ధులు, వితంతువులు ,ఒంటరి మహిళలు తదితర ఆసరా పెన్షన్ దారులకు రూ.4,000 పెన్షన్‌ను వెంటనే అమలు చేయాలని వినతిలో పేర్కొన్నారు.అలాగే అర్హులైన వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కూడా డిమాండ్ చేశారు. బీజేపీ,బిఎస్పి, టీడీపీ,అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు రాము,శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు రాంటెంకి దుర్గారాజ్,బీఎస్పీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్,బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జి గోమాస బ్రహ్మానందం,మండల అధ్యక్షులు రహీం బాబా,అంబేద్కర్ సంఘం నాయకులు డబ్బ్యా సురేందర్, టీడీపీ రాష్ట్ర నాయకులు బైరాజు శ్రీనివాస్, బైరాజ్ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం వ్యవసాయ సాగుకు ముందస్తు కార్యచరణ..




జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జూన్08(సూర్యరేఖ)** రాబోయే వానాకాలం వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన అవగాహన కల్పించాలని,వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖతో కలిసి జిల్లా వ్యవసాయశాఖ సహాయ అధికారులు,వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...భారత వాతావరణశాఖ నివేదిక ప్రకారం జూన్,జూలై నెలల్లో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా,ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లో గత 5-6 సంవత్సరాలతో పోలిస్తే సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఎల్-నినో ప్రభావం కారణంగా వాతావరణంలో వచ్చే మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు.విత్తనాలు వేసే ముందు కనీసం 3నుండి4రోజుల పాటు వర్షాలు కురిసి,భూమిలో ఒకటి నుండి ఒకటిన్నర అడుగుల లోతు వరకు తగిన తేమ ఉన్న తర్వాతే విత్తనాలు విత్తాలని రైతులకు సూచనలు అందించాలని తెలిపారు.పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడం,ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా నేలలో సారం తగ్గిపోవడం వంటి అనేక నష్టాలు కలుగుతాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పొలాలలో పంట అవశేషాలను తగులబెట్టే రైతులపై గ్రామపంచాయతీల ద్వారా 2వేల 500 రూపాయల నుండి 15 వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని,జరిమానా చెల్లించని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యానికి టోకెన్ల జారీని నిలిపివేసే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎల్-నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు 08రకాల సన్న ధాన్యం సాగు చేసేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. రసాయన వ్యవసాయం నుండి సహజ,సేంద్రియ వ్యవసాయానికి రైతులను మళ్లించే లక్ష్యంతో అమలు చేస్తున్న “జాతీయ సహజ వ్యవసాయ మిషన్” కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన 17క్లస్టర్లలో ప్రతి క్లస్టర్‌కు 125మంది రైతులకు సహజ వ్యవసాయంపై శిక్షణ అందించి, దశల వారీగా సహజ వ్యవసాయ విధానాల వైపు మళ్లించాలని,నానో యూరియా వినియోగం, ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతి మండలంలో రైతు నమోదు కార్యక్రమ నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టి,గ్రామ పర్యటనల అనంతరం నివేదికలను సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ జిల్లా అధికారులు, మండల స్థాయి వ్యవసాయ అధికారులు,సహాయ వ్యవసాయ అధికారులు,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మందమర్రిలో జర్మన్ భాషశిక్షణ ప్రారంభం..

విదేశీ ఉపాధికి టామ్ కామ్ ముందడుగు

**మందమర్రి,జూన్08(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర యువతకు అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో తెలంగాణ ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్ కామ్),ఉపాధి, శిక్షణశాఖ ఆధ్వర్యంలో జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవం ఉపాధి,శిక్షణ,కర్మాగారాలు,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద చేతుల మీదుగా ఈ నెల10వ తేదీ ఉదయం10గంటలకు మందమర్రి ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో నిర్వహించబడనుంది. జర్మనీతో పాటు ఇతర యూరోపియన్ దేశాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన భాషా నైపుణ్యాలను అభ్యర్థులకు అందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఉపాధి, శిక్షణశాఖ అధికారులు తెలిపారు.ఈ శిక్షణ ద్వారా అభ్యర్థులు జర్మన్ భాషలో ప్రాథమిక,మధ్యస్థాయి నైపుణ్యాలను పొందడంతో పాటు విదేశీ ఉద్యోగాలకు అవసరమైన సామర్థ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి, శిక్షణశాఖ కమిషనర్, మంచిర్యాల జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు, శిక్షకులు, అభ్యర్థులు,ఇతర ప్రముఖులు పాల్గొననున్నారు. విదేశీ ఉపాధి అవకాశాలపై ఆసక్తి కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) సోమవారం ఒక ప్రకటనలో కోరింది.

## సీఎం రేవంత్ రెడ్డి మెచ్చిన ఫొటో..

“త్రిజనరేషన్స్”గురించి వివరించిన పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్,జూన్08(సూర్యరేఖ)**ఒక మంచి ఫొటో ఎన్నో హృదయాలను కదిలిస్తుంది. ఎంతో మందిని ఆలోచింప చేస్తోంది.ఉప్పల్ భగాయత్ లో ఆదివారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి సభలో అది ఆవిష్కృతమైంది.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,లు సీఎం రేవంత్ రెడ్డికి సంబంధించిన “త్రి జనరేషన్స్”ఫొటోను వారికే బహుకరించారు.సీఎం రేవంత్ రెడ్డికి పరమేశ్వర్ రెడ్డి “త్రి జనరేషన్స్”ఫొటో గురించి వివరించడంతో చాలా సంతోషంగా ఫొటోను సభా ముఖంగా స్వీకరించారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ..



**మందమర్రి,జూన్08(సూర్యరేఖ)** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ సేగ్యం వెంకటేష్ ఆధ్వర్యంలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ఉపాధి పనుల్లో నిమగ్నమైన కూలీలకు ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ ప్యాకెట్లను అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో ఉపాధిహామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు తాగునీరు,అవసరమైన సహాయాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పగిడి రవి,వేలుపుల శంకర్,సేగ్యం మణి, రాజుకుమార్,రికీ,ఫీల్డ్ అసిస్టెంట్ సేగ్యం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డ్రైనేజ్ నిర్మించాలని డిప్యూటీ కమీషనర్ కు వినతి పత్రం.



**మేడ్చల్,జూన్08(సూర్యరేఖ)**మేడ్చల్ డివిజన్ పరిధిలోని కీ.శే లవంగ జగదీశ్వరయ్య ఇంటి నుండి ప్రస్తుత బస్తీ దవాఖాన వరకు డ్రైనేజ్ పైపులు పలిగి,మ్యాన్ హోల్ నుండి నీళ్ళు రోడ్లపై పొంగి రోడ్డుపైకి రావడం ద్వారా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ ని కలిసి నూతన పైప్ లైన్ వేసి సమస్య పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# రామాలయం బంగ్లాలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణ..





స్వామివారికి పంచామృతాభిషేకాలు..
భక్తులకు మహా అన్నదానం..

**మరిపెడ,జూన్08(సూర్యరేఖ)**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీసీతారామాంజనేయస్వామి దేవాస్థానం (రామాలయం బంగ్లా)లో ఆంజనేయస్వామి పూర్వభాద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణ,విశేష పూజలు ,పంచామృతాభిషేకాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.ఉదయం ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టార్ ఆధ్వర్యంలో స్వామివారికిపాలు ,పెరుగు,నెయ్యి ,తేనె,పంచదారతో పంచామృతాభిషేకాలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేక అర్చనలు,పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందించారు.అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.లోకకల్యాణం,సకల జీవకోటి శ్రేయస్సు,సకాలంలో వర్షాలు కురవడం,ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని సంకల్పించి నిర్వహించిన ఈ కార్యక్రమాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో జై శ్రీమన్నారాయణ,జై హనుమాన్ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం అంతా మార్మోగిపోయింది.భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ..అన్నం పరబ్రహ్మ స్వరూపమని,ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం అత్యున్నత పుణ్యకార్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి,మాజీ ఉపసర్పంచ్ గంట్ల రంగారెడ్డి,ఆలయ కమిటీ కార్యదర్శి,కోశాధికారి వుల్లి శ్రీనివాస్,బోనగిరి సత్యనారాయణ,బోడ రూప్లానాయక్, కృష్ణమూర్తి,ఉప్పల రాంబాబు,కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి,బికే చారి,గూడూరు నాగేశ్వరరావు,బూరుగు దిలీప్,గర్రెపెల్లి జానకిరాములు, కాంతారావు, సీతారాములు,వెంకన్న,భాస్కర్,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం..కలుషిత తాగునీటి సరఫరా.

ములుగు మండలం కొక్కొండలో అధ్వాన్నంగా మారిన రక్షిత మంచినీటి ట్యాంక్ పరిసరాలు..
పట్టించుకోని ఎంపీడీవో,పంచాయతీ కార్యదర్శిపై స్థానికుల ఆగ్రహం..
మీరైనా చేయండి..లేదంటే నేనే స్వయంగా శుభ్రం చేస్తా..
వార్డు సభ్యుడు గోద అరుణ్ యాదవ్ హెచ్చరిక







**ములుగు,జూన్ 08(సూర్యరేఖ)**గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చాల్సిన రక్షిత మంచినీటి ట్యాంక్ పరిసర ప్రాంతాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతు న్నాయి.సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొక్కొండ గ్రామంలోని 1వ వార్డులో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్ అధ్వాన్నపు స్థితికి చేరడంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్ చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారం ,ప్లాస్టిక్ బాటిళ్లు,కప్పలు మురుగు నీరు రోగాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. లీకేజీల మయం..మురుగు గుంటగా మారిన ట్యాంక్ కింద భాగం ముఖ్యంగా ట్యాంక్ కింది భాగంలో ఉన్న వాల్వ్‌లు, పైపుల లీకేజీల కారణంగా తాగునీరు పెద్ద ఎత్తున వృధాగా పోతోంది.ఈ నీరంతా అక్కడే నిలిచిపోవడంతో ఒక చిన్న మురుగు గుంటలా తయారైంది.ఆ గుంటలో ప్లాస్టిక్ వ్యర్థాలు,కవర్లు, కప్పలు పేరుకుపోయి నీరు పూర్తిగా కలుషితమైంది. పైపుల లీకేజీల ద్వారా ఈ మురుగు నీరు తిరిగి సరఫరా అయ్యే మంచి నీటిలో కలిసే ప్రమాదం ఉందని,దాంతో తాము కలుషిత నీటిని తాగాల్సి వస్తోందని గ్రామస్థులు భయపడుతున్నారు.ట్యాంక్ సమీపంలోనే ఉన్న నిరుపయోగమైన బావులు, సంపులు కూడా చెత్తతో నిండిపోయి దోమల వ్యాప్తికి స్థావరాలుగా మారాయి.ఈ కలుషిత వాతావరణం వల్ల డయేరియా,టైఫాయిడ్,డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మొద్దు నిద్ర..1వ వార్డు సభ్యుడి తీవ్ర ఆగ్రహం: పరిసరాలు ఇంత అధ్వాన్నంగా ఉన్నా స్థానిక అధికారులు కానీ,ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు ఎంపీడీవో,పంచాయతీ కార్యదర్శి,మిషన్ భగీరథ ఏఈ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వారు మండిపడుతున్నారు. నేనే స్వయంగా శుభ్రం చేస్తా.! అధికారుల ఉదాసీనతపై1వ వార్డు సభ్యుడు గోద అరుణ్ యాదవ్ తీవ్రంగా స్పందించారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా అధికారులు చలనం లేకుండా వ్యవహరించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు."ఇప్పటికైనా అధికారులు స్పందించి శుభ్రం చేయకపోతే..నేనే స్వయంగా రంగంలోకి దిగి ఆ మురుగును,ట్యాంక్ పరిసరాలను శుభ్రం చేస్తా" అని తెలిపారు.

## ఉప్పల్ డిగ్రీ కాలేజీకి భూమి,నిధులను కేటాయించండి..

సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్,జూన్08(సూర్యరేఖ)**ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భూమితో పాటు భవనాల నిర్మాణానికి నిధులను కూడా కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి కోరారు.ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఎంఎంసీ కార్యాలయం, 100 పడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణాలకు భూమి పూజ తర్వాత జరిగిన సభ వేదికపై వజ్రేష్ యాదవ్,పరమేశ్వర్‌రెడ్డి,రజితాపరమేశ్వర్‌రెడ్డి వినతిపత్రాలను అందచేశారు.ఉప్పల్‌లో డిగ్రీ కళాశాలను ఐదారేళ్ల క్రితమే ఏర్పాటు చేశారన్నారు. కానీ,నేటికి డిగ్రీ కళాశాల పాఠశాల భవనంలోనే నడుస్తుందన్నారు.దీంతో ఉప్పల్ భగాయత్‌లో 5 ఎకరాల స్థలంతో పాటు భవనాల నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరారు.దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారు.తక్షణమే స్థల కేటాయింపు,నిధుల కోసం నివేదికను పంపించాలని అధికారులకు ఆదేశించారు.

## ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి..

'ప్రజావాణి'కి ఫిర్యాదుల వెల్లువ..
రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి 121ఫిర్యాదులు..
జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)చంద్రారెడ్డి



**రంగారెడ్డి జిల్లా,జూన్08(సూర్యరేఖ)**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)చంద్రారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం121 65 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ప్రజల నుంచి అందిన వినతులు,ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్షించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణిలో రెవెన్యూశాఖకు సంబంధించిన 27దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించిన 94దరఖాస్తులు అందగా,మొత్తం 121 ఫిర్యాదులు నమోదయ్యాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అనంతరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ..

పనికి హాజరుకావాలని సర్పంచ్ పిలుపు



**మందమర్రి,జూన్08(సూర్యరేఖ)**మండలంలోని పొన్నారం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పథకం కూలీలకు గ్రామసర్పంచ్ పెంచాల మధు ఆధ్వర్యంలో పనికి హాజరైన ఉపాధి కూలీల దాహార్తిని తీర్చే విధంగా మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెంచాల మధు మాట్లాడుతూ...ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పనికి హాజరుకావాలని సూచించారు.ఉదయం 6గంటల నుంచి10గంటల వరకు విధిగా పనిలో పాల్గొనాలని,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలను పొందేందుకు నిరంతర హాజరు అవసరమని ఆయన పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పనులు కీలకమని,కూలీలు సమయపాలన పాటిస్తూ ఉపాధి పనుల్లో పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సురుమిల్లా పద్మ, బోర్లకుంట లక్ష్మణ్,పంచాయతీ కార్యదర్శి హరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కొంగోడు గ్రామంలో గంగమ్మ తల్లికి ఘనంగా బోనాలు..

మృగశిర కార్తి సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు..



**కొల్చారం,జూన్08(సూర్యరేఖ)** కొల్చారం మండల పరిధిలోని కొంగోడు గ్రామంలో మృగశిర కార్తి సందర్భంగా శ్రీశ్రీగంగమ్మతల్లికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు మోసుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు .అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖశాంతులు,పంటల సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ గంపల పరుశు రాం, ఉపాధ్యక్షులు పైస భూమయ్య,కార్యదర్శి కొత్త గోపాల్,డైరెక్టర్లు లాల్ మహేష్,కొన్యాల సత్యనారాయణ,ఎడ్ల రమేష్,పైస దుర్గయ్య, యాదగిరి పాల్గొన్నారు.అలాగే ముదిరాజ్ సంఘం పెద్దలు,ఉపసర్పంచ్ గంపల లక్ష్మయ్య,కొత్త ప్రభాకర్, ఎడ్ల మల్లేశం,బాలకృష్ణ,కొత్త రాములు,పైస శేకులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామ ప్రజలు,యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని గంగమ్మ తల్లికి భక్తి భావంతో బోనాలు సమర్పించారు.భక్తుల రద్దీతో కొంగోడు గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది

# ముఖ్యమంత్రి గారూ నాకు పెన్షన్ ఇవ్వండి..

ఆరేళ్లుగా వీల్‌చైర్‌కే పరిమితం..అయినా కరగని పాలకుల హృదయాలు

రోడ్డు ప్రమాదంలో వెన్నుపూస దెబ్బతిని నడవలేని స్థితిలో శేఖర్

పెన్షన్ కోసం అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం శూన్యం..

ఆయన రెక్కల కష్టంతో బతకాల్సిన ఒక సామాన్యుడు.కానీ,విధి ఆడిన వింత నాటకంలో ఆరు సంవత్సరాల క్రితం జరిగిన ఒక రోడ్డు ప్రమాదం అతని జీవితాన్ని తలకిందులు చేసింది.ప్రమాదంలో వెన్నుపూస పూర్తిగా దెబ్బతినడంతో నడవలేని స్థితికి చేరుకుని,గత ఆరేళ్లుగా వీల్‌చైర్‌కే పరిమితమయ్యాడు.అంతటి అభాగ్యుడికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం,అధికారులు మాత్రం దారుణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు.ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని 22వ వార్డు మైసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెయ్యల శేఖర్ అనే వికలాంగుడి దయనీయ గాథ ఇది..

**మేడ్చల్,జూన్08(సూర్యరేఖ)**రోడ్డు ప్రమాదం తర్వాత బతుకు భారంగా మారడంతో,తనకు వచ్చే వికలాంగుల పెన్షన్ (ఆసరా)ద్వారా జీవితాన్ని వెళ్లదీయవచ్చని శేఖర్ భావించాడు.అందుకోసం గత ఆరు సంవత్సరాలుగా అతను చేయని ప్రయత్నం లేదు,తిరగని ఆఫీసు లేదు.స్థానిక అధికారుల నుంచి మొదలుకొని ప్రజాప్రతినిధుల వరకు అందరినీ ఆశ్రయించాడు. ఎమ్మెల్యే మల్లారెడ్డిని,ప్రస్తుత కౌన్సిలర్‌ను,మాజీ సర్పంచ్‌ను,అలాగే అధికారులను పదుల సార్లు కలిసి నా బాధను చెప్పుకున్నాను.అందరూ వస్తది,ఇస్తాం అని మాటలు చెప్పారే తప్ప ఇంతవరకు నాకు పెన్షన్ మంజూరు కాలేదని శేఖర్ ఆవేదన వ్యక్తం చేశాడు.



**అర్హుడికి అందని సాయం:**

అన్ని అర్హతలు ఉండి,వీల్‌చైర్‌కే పరిమితమైన ఒక వికలాంగుడికి ఆరేళ్లుగా పెన్షన్ రాకపోవడంపై స్థానికులు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కేవలం ఓట్ల కోసమే వస్తారని, ఇలాంటి ఆపద కాలంలో పేదలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడుతున్నారు. నిత్యం మంచానికే పరిమితమైన శేఖర్ కుటుంబం, అతని వైద్య ఖర్చులు మరియు పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతోంది.

**ముఖ్యమంత్రి గారూ..నన్ను ఆదుకోండి:**

పాలకుల చుట్టూ,అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోయిన పెయ్యల శేఖర్...ఇప్పుడు ఆఖరి ఆశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైపు చూస్తున్నాడు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి, మానవతా దృక్పథంతో తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని,తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని శేఖర్ కన్నీటితో వేడుకుంటున్నాడు.

# దళిత మహిళ్గా చైర్‌పర్సన్‌ను అవమానించారని ఆరోపణ..ూూ





మున్సిపల్ కమిషనర్‌పై విమర్శలు

**రామకృష్ణాపూర్,జూన్08(సూర్యరేఖ)** క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణిని ఉద్దేశపూర్వకంగా అవమానించారని మున్సిపల్ కమిషనర్‌తో పాటు అధికారులపై బీఆర్ఎస్ నాయకులు,కౌన్సిలర్లు ఆరోపణ వ్యక్తం చేశారు.వార్డు సభ్యుల సమావేశానికి సంబంధించిన ఫ్లెక్సీల్లో చైర్‌పర్సన్ ఫోటోను పొందుపరచలేదని,ఇది దళిత మహిళా ప్రజాప్రతినిధిని అవమానించడమేనని వారు తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికై కౌన్సిలర్ల మద్దతుతో చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సంధ్యారాణి,అలాగే వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరితలను అధికారులు పదేపదే అవమానిస్తున్నారని వారు ఆరోపించారు.గతంలో పాలకవర్గానికి వ్యతిరేకంగా ప్రెస్ నోట్ విడుదల చేసిన అంశంపై ప్రశ్నించగా,ఉన్నతాధికారుల ఒత్తిడి కారణంగానే అలా చేయాల్సి వచ్చిందని కమిషనర్ తెలిపినట్లు వారు పేర్కొన్నారు.అలాగే బీఆర్ఎస్,సిపిఐ కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టడంలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఇతర పార్టీల వార్డుల్లో పనులకు ఆటంకాలు కల్పిస్తున్నారని ఆరోపణలు చేశారు.వర్షాకాలానికి ముందే డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని చైర్‌పర్సన్ పలుమార్లు సూచించినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి పాలకవర్గం కృషి చేస్తున్నప్పటికీ అధికారుల సహకారం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు భూమన్నగౌడ్,సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్, రమిడి కుమార్,జాడి శ్రీనివాస్,రామిడి ఉమా,అనిల్ రావు,మంద వేణు,ఓదెలు,మేకల రమేష్,సధి,చంద్ర మౌళి,రామిడి లక్ష్మీకాంత్,రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు..

శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్.శ్రీనివాస్,ఐపీఎస్

భూ వివాదం పేరుతో చట్టవ్యతిరేక సమావేశం నిర్వహించిన 11మంది అరెస్ట్

ప్రజల్లో భయాందోళనలు సృష్టించిన వారిపై కేసు నమోదు..

**శేరిలింగంపల్లి,జూన్08(సూర్యరేఖ)** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడ ప్రాంతంలో భూవివాదం నేపథ్యంలో చట్టవ్యతిరేకంగా గుమికూడి ప్రజల్లో భయాందోళనలు సృష్టించిన 11 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.ఈనెల 7వ తేదీన నానక్‌రామ్‌గూడ ప్రాంతంలోని ఓ స్థలంలో భూ వివాదానికి సంబంధించి 10నుంచి 15మంది వ్యక్తులు చట్టవ్యతిరేకంగా గుమికూడి స్థానిక ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారనే సమాచారం గచ్చిబౌలి పోలీసులకు అందింది.వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా,11మంది వ్యక్తులు చట్టవ్యతిరేక సమావేశంగా ఏర్పడి దౌర్జన్యంగా ప్రవర్తిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నట్లు గుర్తించారు.అక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించగా, వారు సరైన సమాధానం ఇవ్వకుండా పోలీసుల విధుల నిర్వహణకు ఆటంకం కలిగించారు.దీంతో పోలీసులు తక్షణ చర్యగా వారిని అదుపులోకి తీసుకుని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.విచారణలో నానక్‌రామ్‌గూడ పరిధిలోని జనచైతన్య కంపెనీకి సంబంధించిన భూవివాదం నేపథ్యంలో ఆకంపెనీలో పనిచేసే శివప్రసాద్,శ్రీకాంత్ గౌడ్,లు భూవివాదాన్ని సెటిల్ చేసేందుకు కొంతమందిని అక్కడికి పిలిపించినట్లు వెల్లడైంది.అదుపులోకి తీసుకున్న వారిలో హర్విందర్ సింగ్,సూర్జీత్ సింగ్, మేరాజ్,జగదీష్ సింగ్,హరిప్రీత్ సింగ్,సిమ్రంజిత్ సింగ్,ఉపేందర్ సింగ్,చరణ్ సింగ్,బల్వేందర్ సింగ్, మన్మీత్ సింగ్ తదితరులు ఉన్నారు.వీరిలో నలుగురు నిందితులపై గతంలో



కూడా క్రిమినల్ కేసులు నమోదై ఉన్నట్లు విచారణలో తేలింది.ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం,చట్టవ్యతిరేక సమావేశం నిర్వహించడం ,ప్రజాశాంతికి భంగం కలిగించడం,అలాగే పోలీసుల విధుల నిర్వహణకు ఆటంకం కలిగించినందుకు నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)సెక్షన్లు189,132,270 కింద కేసు నమోదు చేసి న్యాయస్థానానికి తరలించారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్ శ్రీనివాస్,ఐపీఎస్ మాట్లాడుతూ...చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు,చట్టవ్యతిరేక సమావేశాలు,ప్రజల్లో భయాందోళనలు సృష్టించే చర్యలను సైబరాబాద్ పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోరని హెచ్చరించారు.భూ వివాదాలు లేదా ఇతర ఆస్తి సంబంధిత సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని సూచించారు.భూ వివాదాల పేరుతో బలప్రయోగం, బెదిరింపులు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి..

మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్



**మేడ్చల్,జూన్08(సూర్యరేఖ)**మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్-కిష్టాపూర్ డివిజన్‌లో ఉన్న వీకర్ సెక్షన్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలను స్థానిక ప్రజలతో కలిసి మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ డిప్యూటీ కమిషనర్ సుదాన్ష్ దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా కాలనీ మహిళలతో డిప్యూటీ కమిషనర్ కు సమస్యల పరిష్కారానికై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తుడుం గణేష్ మాట్లాడుతూ...కాలనీలో డ్రైనేజీ పనులు పూర్తి చేసిన అనంతరం రోడ్లను పునరుద్ధరించకుండా వదిలిపెట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై స్పందించిన కమిషనర్ త్వరలోనే రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.అలాగే కాలనీలోని పలు హ్యాండ్‌పంపులు పనిచేయకపోవడంతో తాగునీటి సమస్య తలెత్తుతోందని పేర్కొన్నారు.దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారని అన్నారు.మరోవైపు కొన్ని వీధుల్లో గోదావరి తాగునీటి సరఫరా సక్రమంగా అందడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు.ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుమార్,పవన్,సురేష్ ,ప్రవీణ్, కాలనీలోని మహిళలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

కౌన్సిలర్ గోపతి భాగ్యరాజయ్య



**రామకృష్ణాపూర్,జూన్08(సూర్యరేఖ)** క్యాతనపల్లి మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలోని గాంధీనగర్ మహంకాళి ఆలయం వద్ద సోమవారం నిర్వహించిన వార్డు సభ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ గోపతి భాగ్యరాజయ్య వార్డులో నెలకొన్న సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వార్డులోని డ్రైనేజీలను దశలవారీగా శుభ్రం చేయాలని, విద్యుత్ తీగలకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని,రోడ్ల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని ఆయన అధికారులను కోరారు. అలాగే ప్రజలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ముందుగానే కౌన్సిలర్,మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు చెత్త బుట్టలను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.వాటిలో తడి చెత్త,పొడి చెత్త,గాజు పింగాణీ వస్తువులు, కప్‌బోర్డులు,ఆట వస్తువుల వంటి వ్యర్థాలను వేర్వేరుగా వేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా కొత్త పెన్షన్ దరఖాస్తులు మంజూరు చేయాలని,ఎక్కువ సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు మిగిలి ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు కేటాయించాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి,వార్డు ఆఫీసర్ రవికుమార్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట..

పేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయనిధి..

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ రవినాయక్



**మరిపెడ,జూన్08(సూర్యరేఖ)**పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ రవినాయక్ అన్నారు .ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సహకారంతో మంజురైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా గుగులోత్ రవినాయక్ మాట్లాడుతూ...సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు సంజీవని లాంటిదన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం ఈ పథకం కింద నిధులు మంజూరు చేస్తోందన్నారు.పేదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు.చెక్కు మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కు లబ్ధిదారుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ బద్రు, నాయకులు లూనావత్ వెంకన్న,సుమన్, మనోజ్, వంశీ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులక్రితం డాక్టర్స్ పై దాడి జరిగిన పాటించుకోని పై అధికారులు,పోలీసులు..






విధులు బహిష్కరించి ఆందోళన బాటపట్టిన వైద్యులు..

**నాంపల్లి,హైదరాబాద్,జూన్08(సూర్యరేఖ)** నీలోఫర్ ఆస్పత్రిలో రెసిడెంట్ డాక్టర్ డాక్టర్ నందన్ జూన్ 6వ తేదీ శనివారం డ్యూటీలో ఉండగా ఐదుగురు అటెండర్లు దాడి చేశారు.నీలోఫర్ ఆసుపత్రిలోని నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో శిశువును ఉంచినప్పుడు రోగి క్షేమంగా ఉన్నారని డాక్టర్ నందన్ అటెండర్లకు తెలియ జేశారు.పాప ఏడుపు విన్న కుటుంబ సభ్యులు మళ్లీ యూనిట్లోకి ప్రవేశించి డాక్టర్తో వాగ్వాదానికి దిగారు.తల్లిని మాత్రమే ఎన్ఐసీయూలో ఉంచేందుకు అనుమతిస్తామని డాక్టర్ వివరించగా,అటెండర్లు పట్టించుకోలేదు. సహాయకులు ఇద్దరు పురుషులు,ముగ్గురు మహిళలు వైద్యుడిపై శారీరకంగా దాడి చేశారు. నిలోఫర్ ఆస్పత్రిలో పీజీ వైద్యుడిపై రోగి సహాయకుడి దాడి చేయడాన్ని నిరసిస్తూ...విధులు బహిష్కరించి ఆందోళనకు దిగిన పీజీ వైద్యులు,పిజి విద్య విద్యార్థులపై రోగి సహాయకులు దాడి చేయడాని నిరసిస్తూ...దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్న బాలికను ఆసుపత్రికి తీసుకొచ్చారు.వచ్చిన మొదటి రోజునుండి బాలిక తాలూకు కుటుంబసభ్యులు ఐసీయూలో పదుల సంఖ్యలో వచ్చి తీవ్ర ఇబ్బందులు పెట్టారు.శనివారం అర్ధరాత్రి రోగి సహాయకుడు ఐసీయూలోకి వచ్చి వాగ్వాదం చేసి డాక్టర్ పై రోగి సహాయకుడు దాడి చేశారు.వెంటనే స్పీఎఫ్ పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు డాక్టర్స్ కు కాకుండా దాడికి పాల్పడిన వారికే మద్దత్తు పలకడానికి పిజి వైద్యులు తీవ్రంగా ఖండించారు.పోలీసులు పట్టించుకోకపోవడంతో పిజి వైద్యులు వీధులు బహిష్కరించి ఆందోళ చేపట్టారు... నీలోఫర్ హాస్పిటల్లో రెండో సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ రెసిడెంట్ డాక్టర్పై జరిగిన హింసాత్మక దాడిని తెలంగాణ హెల్త్కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్ఆర్డిఎ)తీవ్రంగా ఖండించింది.అన్ని ప్రభుత్వ వైద్య సదుపాయాలలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ని మోహరించాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది.హెచ్ఆర్డిఎ విడుదల చేసిన ప్రకటన ప్రకారం రెసిడెంట్ డాక్టర్ రెస్పిరేటరీ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఆర్ఐసియు)లో డ్యూటీలో ఉండగా ఈ ఘటన జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఆర్డిఎ సభ్యులు మాట్లాడుతూ...ఐసియూ ప్రోటోకాల్లకు అనుగుణంగా రోగి భద్రత దృష్ట్యా డాక్టర్ కఠినంగా వ్యవహరిస్తున్నారని అసోసియేషన్ పేర్కొంది. అయినప్పటికీ వైద్య బృందానికి సహకరించడానికి బదులుగా రోగి యొక్క సహాయకులు వైద్యుడిపై శారీరక హింసకు పాల్పడరని ఆవేదన వ్యక్తం చేశారు.వైద్య సిబ్బందిపై హింస ఆందోళనకరంగా పెరుగుతోందని హెచ్ఆర్డిఎ ఆగ్రహంతో ఆందోళన వ్యక్తం చేసింది.

# పలు గ్రామాల్లో ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక గ్రామ సభలు..

**మరిపెడ,జూన్08(సూర్యరేఖ)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గ్రామ సభలను ఘనంగా నిర్వహించారు.గ్రామాల అభివృద్ధి,ప్రజాసమస్యల పరిష్కారం ,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఈ సభల్లో విస్తృతంగా చర్చించారు. మండలంలోని వీరారం గ్రామంలో సర్పంచ్ గుండె రామన్న,చిల్లంచర్ల గ్రామంలో సర్పంచ్ సిరాజుద్దీన్,రాంపురంలో పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,బావోజీగూడెంలో సర్పంచ్ భూక్యా శంకర్ నాయక్,అజ్మీరతండాలో బానోత్ లైలా సురేష్,వెంకంపహాడ్ లో సర్పంచ్ ఉప్పల సోమన్న,పాంబండ తండలో సర్పంచ్ మాలోత్ మాలి ఉమ్లా,అజ్మీరాతండాలో సర్పంచ్ అజ్మీరా రవి నాయక్,ఉల్లేపెల్లిలో సర్పంచ్ నవిలే కళమ్మ వెంకన్న,లూనావత్ తండాలో సర్పంచ్ సోనియా వెంకన్న,భూక్యాతండాలో సర్పంచ్ బోడ మాంగిని శంకర్ నాయక్,దంటకుంట తండాలో సర్పంచ్ గుగులోత్ అరుణ సోమా నాయక్,ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు.వివిధ శాఖల అధికారులు ఈ సభలలో పాల్గొనితడి,పొడి చెత్త నిర్వహణ,వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు,జాగ్రత్తలు,ఇంకుడు గుంతలు,పారిశుధ్యం వీధిలైట్లు,పర్యావరణ పరిరక్షణ,రానున్న వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పంట మార్పిడి,సేంద్రియ వ్యవసాయం,పచ్చి రొట్ట విత్తనాల సాగు,పరిసరాల పరిశు



భ్రత,త్రాగునీరు,గ్రామ సమస్యలు,ప్లాస్టిక్ నిషేధం, తదితర అంశాలపై విస్తృతంగా చర్చించడంతోపాటు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ...ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని,గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేసే వేదికే గ్రామ సభ అని,గ్రామ సభ ద్వారా గ్రామ ప్రజలకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్లు ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు ,అంగన్వాడీ టీచర్లు,ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన యుద్ధవిద్యలకు పునర్జీవం..

## కళలను కాపాడుకోవాలి..

## ద్వారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కర్రసాము శిక్షణను అభినందనీయం..

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి







**కిస్మత్పూర్,జూన్08(సూర్యరేఖ)** కర్రసాము వంటి సాంప్రదాయ యుద్ధ కళలను 'ద్వారా ఫౌండేషన్'ఆధ్వర్యంలో ప్రోత్సహించడం అభినందనీయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు.'ద్వారా ఫౌండేషన్'ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కర్రసాము శిక్షణా కార్యక్రమానికి సంబంధించిన సమారోప్ ఉత్సవ్ కిస్మత్పూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి జీఎంసీ ట్రస్ట్ చైర్మన్ గోకారి అర్జున్ గౌడ్,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యుల డాక్టర్ అన్నదానం వెంకట సుబ్రహ్మణ్యంలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శిక్షణ పొందిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువతలో క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం,స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.అంతరించిపోతున్న కర్ర, కత్తిసాము లాంటి ప్రాచీన కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ వ్యాయామ క్రీడలు నేర్చుకుంటే ఆత్మవిశ్వాసం పెరుగడం ఖాయమని,అంతేకాకుండా గ్రహణ శక్తి,మనోధైర్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని తెలిపారు. ఇందుకు నీరుడు పవన్ సాయి చూపుతున్న చొరవ ప్రత్యేకంగా అభినందించి,ప్రశంసించారు.

### అప్పా జంక్షన్ సమీపంలో రోడ్డు ప్రమాదం..

ఆటో డ్రైవర్ తీవ్ర గాయాలతో మృతి..




**రాజేంద్రనగర్,జూన్08(సూర్యరేఖ)**నగర శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.వేగంగా వచ్చిన కారు ఆటోను ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ తీవ్ర గాయాలతో మృతి చెందాడు.వివరాల ప్రకారం..పోలీసుస్టేషన్ పరిధిలోని అప్పాజంక్షన్ కూడలి వద్ద వేగంగా వచ్చిన కారు ఆటోను ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు .ప్రమాద సమయంలో కారులో నలుగురు ప్రయాణిస్తున్నట్లు సమాచారం.గాయపడిన ఆటో డ్రైవర్ను స్థానికులు వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా,చికిత్స పొందుతూ అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.నార్సింగి నుంచి అప్పాజంక్షన్ వైపు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు,కారు వేగం,డ్రైవర్ నిర్లక్ష్యం వంటి అంశాలపై విచారణ కొనసాగుతోంది .మృతుడి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

### లింగాపూర్ ఎస్సై సురేష్ ను సన్మానించిన

నార్నూర్ పిఏసిఎస్ చైర్మన్ ఆడే సురేష్ నాయక్

**లింగాపూర్,జూన్08(సూర్యరేఖ)**లింగాపూర్ మండల నూతన ఎస్సైగా సిహెచ్,సురేష్ బాధితులు చేపట్టారు.ఈ మేరకు నార్నూర్ పిఏసిఎస్ చైర్మన్ ఆడే సురేష్ నాయక్ మండల బిఅర్ఎస్ శ్రేణులతో కలిసి సురేష్ లింగాపూర్,ఎస్సై సిహెచ్,సురేష్ కు ఘన స్వాగతం పలకుతూ శాలవతో ఘనంగా సన్మానించారు,అనంతరం లింగాపూర్ ఎస్సై సురేష్ మాట్లాడుతూ...లింగాపూర్ మండల ప్రజలకు శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీస్ శాఖ ద్వారా మంచి సేవలు అందిస్తానని ఎస్సై పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నార్నూర్ మండల బిఆర్ఎస్ కార్యకర్తలు,జెఎసి నాయకులు,న్యాయవాది,బానోత్ జగన్, ఉట్నూర్, పవార్,దేవిదాష్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ మహిళ ఆత్మహత్య



**రాజేంద్రనగర్,జూన్08(సూర్యరేఖ)** ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. .మహబూబ్నగర్ జిల్లాకు చెందిన విజయలక్ష్మి (37)కుటుంబ సభ్యులతో కలిసి ఉపాధి కోసం హైదరాబాద్కు వచ్చి కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తోంది.గత కొంతకాలంగా ఆమె ఆరోగ్య సమస్యలతో బాధపడు తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ నేపథ్యంలో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విజయలక్ష్మి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్య సమస్యల కారణంగానే ఆమె ఆత్మహత్యకు పాల్పడిందా లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో నూతన జిల్లా మాస్ ఎడ్యుకేషన్డమీడియా అధికారిగా జి.మంజుల బాధ్యతల స్వీకరణ..



**రాజేంద్రనగర్,జూన్08(సూర్యరేఖ)**రంగారెడ్డి జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయంలో నూతనంగా నియమితులైన జిల్లా మాస్ ఎడ్యుకేషన్, మీడియా అధికారిగా జి.మంజుల సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య,వైద్య,కుటుంబ సంక్షేమశాఖ ఉత్తర్వుల మేరకు మహబూబ్ నగర్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాల యం నుంచి రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన జి.మంజుల, ఇప్పటివరకు ఈ బాధ్యతలను నిర్వహించిన కె.శ్రీనివాసులు నుండి బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది నూతన అధికారిని ఆత్మీయంగా స్వాగతించారు. ప్రజారోగ్య కార్యక్రమాల ప్రచారం,ఆరోగ్య అవగాహన కార్యక్రమాల నిర్వహణ,జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సమాచార వ్యాప్తి,మీడియా సమన్వయం, ప్రజలకు ఆరోగ్య సంబంధిత సమాచారాన్ని సమర్థవంతంగా చేరవేయడంలో జిల్లా మాస్ ఎడ్యుకేషన్,మీడియా అధికారి కీలక పాత్ర పోషిస్తారని అధికారులు పేర్కొన్నారు.అనంతరం జి.మంజుల మాట్లాడుతూ...జిల్లా వైద్య,ఆరోగ్య అధికారిణి డాక్టర్ స్వర్ణకుమారి మార్గదర్శకత్వంలో ప్రజారోగ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యంగా తల్లి-శిశు ఆరోగ్యం,టీకా కార్యక్రమాలు, అంటువ్యాధుల నియంత్రణ,ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు,ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు, కార్యక్రమ నిర్వాహకులు,కార్యాలయ సిబ్బంది పాల్గొని నూతన అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి..






ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక ముగింపులో రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,జూన్08(సూర్యరేఖ)**ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం చొరవ చూపడం జరుగుతుందని,ఈ మేరకు ఎవరు ఎలాంటి సమస్యలు వివరించినా వాటి పరిష్కారంపై దృష్టి పెట్టడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు .ప్రజలు ఎలాంటి సమస్యలు తన దృష్టికి తీసుకు వచ్చినా వాటి పరిష్కారానికి అన్ని విధాలా సహకరించడం జరుగుతుందని వివరించారు .రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం, పాలమాకుల గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా ఉత్సాహంగా సాగుతున్న "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" (99రోజుల కార్యాచరణ కార్యక్రమం)ముగింపు దశ గ్రామ సభ సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రజా సమస్యలను ఎమ్మెల్యే నేరుగా అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుంచి పలు వినతులను స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన,పారిశుధ్య మెరుగుదల,ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ జరుగని అభివృద్ధిని చేసినట్లు చెప్పారు.పాలమాకుల గ్రామాభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ప్రజలు ఏ సమస్య వచ్చినా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు .ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసే బాధ్యత మీదేనని నాయకులను సూచించారు.

# సమస్యల పరిష్కారానికి వార్డు సభలు కీలకం..

పట్టణ సమగ్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి..

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..

మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి

**మరిపెడ,జూన్08 (సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలోని వార్డు సమస్యల పరిష్కారానికి సభలు కీలకంగా ఉపయోగపడతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.సోమవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కౌన్సిలర్ నీల లచ్చిరాం10వ వార్డులో కౌన్సిలర్ బాదావత్ బేబీ రవి,11వ లావుడ్యా సత్యవతి యుగంధర్,12వ వార్డులో కౌన్సిలర్ గంట్ల గౌతంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వార్డు సభల్లో ఆమె పాల్గొని మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక మరియు 99రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడమే లక్ష్యమని అన్నారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు.వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు వార్డు సభలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.తాగునీరు, పారిశుద్ధ్యం,వీధిదీపాలు,రహదారులు, విద్యుత్, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయాలని సూచించారు.పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని,ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో పాటు వార్డు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి



తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నీలా లచ్చిరామ్,బాదావత్ బేబీ రవి,గంట్ల గౌతమ్ రెడ్డి,సత్యవతి యుగంధర్,మెరుగు రాము,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,టౌన్ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,అప్సర్, అజీజ్,అలువాల ఉపేందర్,గంధసిరి బిక్షపతి,కారంపూడి ఉపేందర్,జానీ పాషా,చెన్నూరు మహేష్,భాషిపంగు రవికాంత్,వ్యవసాయ విస్తరణ అధికారి అరవింద్,ద్యుత్ శాఖ అధికారి ఉమా మహేశ్వరరావు,అంగన్‌వాడీ సిబ్బంది,ఆర్పీ సిబ్బంది,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఆరోపణలు సబబు కాదు..

మాటలాపి ఇచ్చిన హామీలు నెరవేర్చండి

సీఎం వ్యాఖ్యలపై

గోల్కొండ,గోశామహెల్ ఇన్ చార్జ్ బీజేపీ ఇంచార్జ్ వై.శ్రీధర్ ఫైర్

**రాజేంద్రనగర్,జూన్08(సూర్యరేఖ)** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కోహెడ రైతుల మార్కెట్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర నిధులకు అడ్డుపడుతున్నారు,కేంద్రం నిధులు రానివ్వడం లేదని చేసిన వ్యాఖ్యాలను ఖండిస్తున్నామని గోల్కొండ,గోశామహెల్ ఇన్ చార్జ్ బీజేపీ ఇంచార్జ్ వై.శ్రీధర్ అన్నారు.ఇలాంటి అసంబద్ధ వ్యాఖ్యలను సీఎం రేవంత్ రెడ్డి చేయడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ...విలేకరులతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల గురించి తెలియజేశారు.ప్రధాని మోడీ రాష్ట్ర అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్నారని గుర్తు చేశారు.గ్రామ పంచాయతీ అభివృద్ధికి రూ.10వేల కోట్లు,అమృత్ 2.0 కొరకు రూ.3849 కోట్లు,నేషనల్ హైవే 167 విస్తరణ కొరకు రూ.3175 కోట్లు,పీఎం ఈ-డ్రైవ్ బస్సుల కొరకు రూ.3వేల కోట్లు,జగిత్యాల నుంచి మంచిర్యాల నేషనల్ హైవే కొరకు రూ.2731 కోట్లు,ఆర్మూర్ జిగిత్యాల నేషనల్ హైవే కోసం రూ.2472 కోట్లు,జిగిత్యాల కరీంనగర్ నేషనల్ హైవే కొరకు రూ.2395 కోట్లు,వరంగల్-కరీంనగర్ కారిడార్ కొరకు రూ.1420 కోట్లు,ఇవి కాగితాల మీద మాటలు కావు,తెలంగాణ నెల మీద మోడీకి ఉన్న ప్రగతి ముద్రలు ఇన్ని కోట్లు ఇచ్చిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రానికి వచ్చే నిధులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాకుండా చేస్తున్నారని అనడం కాదు,మీరు రెండు సంవత్సరాలు గడిచిన తెలంగాణకు చేసింది ఏమి లేదు,కానీ మా నాయకుని అనడం సబబు కాదన్నారు.మంత్రికి మేము మద్దతు తెలుపుతున్నామని,మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు రైతుల దగ్గర ఉన్న ధాన్యం కొన్నది లేదు,తెలంగాణ రాష్ట్రం అభివృది కొరకు ఆలోచన లేదు,ప్రజల కొరకు



ఆలోచనలేదు,ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసింది లేదు,మీరే అన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తే కాసీ రాష్ట్ర ప్రభుత్వానికి పూట గడిచే పరిస్థితి లేదన్నారు.రేవంత్ మాటలు కొండలు,కోటలు దాటుతున్నాయని,చేతలు మాత్రం సచివాలయం గేటు దాటడం లేదని విమర్శించారు. తెలంగాణ రాజకీయ ప్రస్థానంలో అధికారం మారినా ప్రజల ఆకాంక్షలు మాత్రం నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అంటే ముస్లిం,ముస్లిం అంటే కౌంగ్రెస్ అని కేంద్రం ఇచ్చిన సొమ్ముతోనే మీరు మీ ప్రభుత్వం నడుపుతున్నవా మరి మీరు చేసింది ఏముందని ఆరోపించారు.

## నూతన లింగాపూర్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ సురేష్,కు ప్రజాసంఘాల నాయకులు శాలువాతో సన్మానం




**లింగాపూర్,జూన్08(సూర్యరేఖ)** ఇటీవల లింగాపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ సురేష్,కు లంబాడా జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు నేతావత్ రాందాస్ నాయక్, భానోత్ జగన్ నాయక్,అడ్వకేట్ పిఎస్సిఎస్ చైర్మన్ ఆడే సురేష్ నాయక్,పవర్ దేవిదాస్ జాదవ్, అర్జున్,లు తదితరులు సోమవారం మర్యాదపూర్వకం గా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం చేస్తున్న కృషి అభినయమని పేర్కొన్నారు.

## భాషిపంగు వెంకన్న మృతదేహానికి నివాళి..



**మరిపెడ,జూన్08(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ కేంద్రానికి చెందిన భాషిపంగు వెంకన్న వడదెబ్బకు గురై సోమవారం మృతి చెందాడు .విషయం తెలుసుకున్న మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ విస్సారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ సత్యవతి యుగంధర్, మాజీ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశు రాములు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. వెంకన్న భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భాషిపంగు వెంకన్న మృతి అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందే అన్ని రకాల సంక్షేమ,ఆర్థిక సహాయాలు అందేలా తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వారి వెంట కౌన్సిలర్ మెరుగు రాము,నాయకులు గంట్ల మహిపాల్ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు,పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు ,గ్రామస్తులు,కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## చెవిలో పువ్వులతో 'ప్రజాపాలన'కు నిరసన..

ప్రగతిప్రణాళిక సభలో బీఆర్ఎస్ నేత వినూత్న ఆందోళన..

కాంగ్రెస్-బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం..




**రామాయంపేట,జూన్08(సూర్యరేఖ)** ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న 'ప్రగతి ప్రణాళిక-ప్రజాపాలన'సభలు ప్రజల గోడులను వినడానికే పరిమితమవుతున్నాయన్న విమర్శలు మళ్లీ తెరపైకి వచ్చాయి.వారం రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమాలతో ఒరిగేదేమీ లేదంటూ రామాయంపేట మున్సిపాలిటీ ఎనిమిదో వార్డులో సోమవారం బీఆర్ఎస్ నేత చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలపడం రాజకీయ వేడిని రాజేసింది.అధికార కాంగ్రెస్‌పై ఘాటు విమర్శలు చేసిన బీఆర్ఎస్ నాయకుడికి అక్కడే ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎదురుదాడికి దిగడంతో సభా ప్రాంగణం కొద్దిసేపు వాదోపవాదాలకు వేదికగా మారింది. చెవిలో పువ్వులతో నిరసన.. మున్సిపల్ ఎనిమిదో వార్డులో నిర్వహించిన ప్రగతి ప్రణాళిక-ప్రజాపాలన సభకు హాజరైన మాజీ ఎంపీటీసీ,బీఆర్ఎస్ నాయకుడు అహ్మద్ రెండు చెవుల్లో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల చెవిలో పువ్వులు పెట్టిందని ఆరోపించారు.ఇప్పుడు ప్రజాపాలన పేరుతో సభలు నిర్వహిస్తూ మరోసారి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రజలు ఆ మాయమాటలను నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. కాంగ్రెస్ నేతల అభ్యంతరం.. అహ్మద్ వ్యాఖ్యలపై సభలో పాల్గొన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటోందని వారు పేర్కొన్నారు.దీంతో ఇరుపక్షాల నేతల మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం సాగింది.పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుందనే సమయంలో స్థానిక నాయకులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను శాంతింపజేశారు. 'సమస్యలు కాగితాలకే పరిమితం'.. ప్రజాపాలన సభల్లో వినతులు స్వీకరిస్తున్నప్పటికీ వాటి పరిష్కారంపై స్పష్టత కనిపించడం లేదని పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను నమోదు చేసుకోవడమే తప్ప, పరిష్కార ప్రక్రియ ముందుకు సాగడం లేదని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రకటిస్తున్న కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష ఫలితాలు అందించేలా ఉండాలని కోరారు.రాజకీయ రంగు పులుముకున్న సభ..స్థానిక సమస్యల పరిష్కార వేదికగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభ రాజకీయ విమర్శలు,ప్రతి విమర్శలతో హాట్‌టాపిక్‌గా మారింది.చెవిలో పువ్వులతో బీఆర్ఎస్ నేత చేసిన నిరసన కార్యక్రమం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, కాంగ్రెస్-బీఆర్ఎస్ నేతల మధ్య జరిగిన వాగ్వాదం స్థానికంగా చర్చనీయాంశమైంది .ప్రజాసమస్యలపై స్పష్టమైన చర్యలు కనిపించకపోతే ఇటువంటి నిరసనలు మరింత పెరిగే అవకాశముందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# హెచ్-ఫాస్ట్,జీహెచ్ఎంసీ ఉమ్మడి దాడి





అంతర్-రాష్ట్ర చికెన్ వ్యర్థాల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు..

90టన్నుల వ్యర్థాలు,7వాహనాలు స్వాధీనం..


**రాజేంద్రనగర్,జూన్08(సూర్యరేఖ)** ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగించే అంతర్-రాష్ట్ర చికెన్ వ్యర్థాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను హైదరాబాద్ సిటీ పోలీస్ కింద పనిచేసే 'హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ టీం,గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వెటర్నరీ వైద్యుల బృందం ఉమ్మడిగా దాడి చేసి రట్టు చేశాయి.నమ్మకమైన సమాచారం మేరకు సోమవారం తెల్లవారుజామున ఉమ్మడి బృందాలుఅంబర్‌పేట్, కుల్సుంపురా,అత్తాపూర్, రాజేంద్రనగర్ పరిధిలోని చికెన్ వ్యర్థాల రవాణా గోదాములపై ఏకకాలంలో దాడులు నిర్వహించాయి.ఈ ఆపరేషన్‌లో భాగంగా అక్రమంగా తరలిస్తున్న 7నాలుగు చక్రాల రవాణా వాహనాలను పోలీసులు అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు.ఈ వాహనాలలో ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తున్న సుమారు 90టన్నుల పచ్చి చికెన్ వ్యర్థాలను గుర్తించి సీజ్ చేశారు.పోలీసుల ప్రాథమిక విచారణలో నిర్వాహకులు హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఉన్న వివిధ చికెన్ షాపుల నుండి ఈ వ్యర్థాలను సేకరిస్తున్నట్లు తేలింది.వాస్తవానికి నిబంధనల ప్రకారం ఈ వ్యర్థాలను చెంగిచెర్లలోని రెండరింగ్ పాయింట్‌కు తరలించాల్సి ఉంటుంది.కానీ ఎలాంటి చెల్లుబాటు అయ్యే లైసెన్స్,అనుమతులు లేకుండా,వాణిజ్య చేపల చెరువుల్లో మేతగా ఉపయోగించడం కోసం వీటిని ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం,ఏలూరు,భీమడోలు,ఉండి (పశ్చిమ గోదావరి జిల్లా) ప్రాంతాలకు,అలాగే నల్గొండలోని మాల్ టౌన్‌కు అక్రమంగా తరలిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులపై సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి,కఠిన చట్టపరమైన చర్యలు ప్రారంభించారు.స్వాధీనం చేసుకున్న సుమారు 90 టన్నుల చికెన్ వ్యర్థాలను జీహెచ్ఎంసీ వెటర్నరీ వైద్యుల పర్యవేక్షణలో నిర్దేశిత నిబంధనల ప్రకారం సురక్షితంగా పారదోలారు. హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ సుదీర్ఘ ఆపరేషన్ జరిగింది.హెచ్-ఫాస్ట్ ఇన్‌స్పెక్టర్లు ఎన్.రంజిత్ కుమార్,ఎం.అంజయ్యలతో పాటు సబ్-ఇన్‌స్పెక్టర్లు,హెచ్-ఫాస్ట్ సిబ్బంది,జీహెచ్ఎంసీ వెటర్నరీ వైద్యులు ఈ దాడులలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు.పచ్చి చికెన్ వ్యర్థాలను సేకరించడం,నిల్వ చేయడం,వాణిజ్య చేపల చెరువుల్లో వాటిని ఆహారంగా వేయడం పూర్తిగా నిషేధించబడింది.ఇటువంటి అత్యంత అపరిశుభ్రమైన పద్ధతుల వల్ల ఆహార గొలుసులోకి ప్రమాదకరమైన బయోలాజికల్ బ్యాక్టీరియా/విషపదార్థాలు ప్రవేశిస్తాయి.ఈ వ్యర్థాలను తిని పెరిగిన చేపలను తినడం వల్ల మనుషులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ఇది ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరం.కావున చికెన్ వ్యాపారులు,ప్రజలు ఎవరైనా ఇటువంటి అక్రమ నిల్వలు,వ్యర్థాల తరలింపులను గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించి ప్రజారోగ్య సంరక్షణలో భాగస్వాములు కావాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కోరుతున్నారు.

# ముత్యాలమ్మ మహోత్సవాలకు భక్తి వైభవం..

ప్రజలతో మమేకమైన బీఆర్ఎస్ నాయకులు..

1వ వార్డులో నిర్వహించిన శ్రీముత్యాలమ్మ మహోత్సవం భక్తి,సంప్రదాయం,సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఘనంగా జరిగింది.వేలాది మంది భక్తుల నడుమ జరిగిన ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులు,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.





**రామాయంపేట,జూన్08(సూర్యరేఖ)**పట్టణంలోని 1వ వార్డులో నిర్వహిస్తున్న శ్రీముత్యాలమ్మ మహోత్సవం అత్యంత వైభవంగా సాగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత్ రావు,5వ వార్డ్ కౌన్సిలర్ చౌదరి చరిత మహోత్సవాలకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొని వారి ఆనందాన్ని పంచుకున్నారు.మహోత్సవ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా,అమ్మవారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.సంప్రదాయ బాణీలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ముత్యాలమ్మ తల్లి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు .ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యత,సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్,వినయ్, వంశీ,మనోజ్,నాగరాజ్,బాబు, రాము,వేణు,సతీష్, శ్రీకాంత్,భాను ,విశాల్, కుమార్, నవీన్,ప్రవీణ్ తదితరులు పాల్గొని ఉత్సవాల విజయవంతానికి కృషి చేశారు.

## మృగశిర కార్తి వేళ ఘనంగా కట్ట మైసమ్మ బోనాలు..

సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య నాగరాజు





**రామాయంపేట,జూన్08(సూర్యరేఖ)** మృగశిర కార్తి సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని కట్ట మైసమ్మ అమ్మవారికి సోమవారం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో మహిళలు,భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్యనాగరాజు మాట్లాడుతూ...మృగశిర కార్తి సందర్భంగా కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం పంటలతో కళకళలాడాలని,ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు,సంప్రదాయాలను పరిరక్షించడంలో ఇలాంటి ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు,6వ వార్డు కౌన్సిలర్ పుట్టి సందీప్,9వ వార్డు కౌన్సిలర్ దేవుని రంజిత్,డీసీసీ ఉపాధ్యక్షుడు చింతల యాదగిరి, జిల్లా కార్యదర్శి పోచమ్మల గణేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు మోబిన్,చిలుక విరాట్,పోచమ్మల భాను,సుధీర్ గౌడ్,గణేష్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు 12ఏళ్లు పూర్తి..

మరిపెడ మండలంలో తల్లి పేరుతో మొక్కలు నాటిన బిజెపి నేతలు..





**మరిపెడ,జూన్08(సూర్యరేఖ)**దేశ ప్రధానిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మరిపెడ మండలంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వివిధ బూత్‌ల పరిధిలో తల్లి పేరుతో ఒక మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వద్దిరాజు రామచంద్రరావు,మండల అధ్యక్షుడు కట్టోజు గంగాధర్,టౌన్ అధ్యక్షురాలు భూక్యమంగమ్మ,జిల్లా కార్యదర్శి నంద్యాల అశోక్,జిల్లా నాయకులు పల్లె సందీప్,పాల్వాయి భాస్కర్,భూక్యకాంతమ్మ,మండల నాయకులు భూక్యవీరన్న,జక్కుల నాగరాజు,బొమ్మనపల్లి నాగరాజు,జనార్ధన్,పులి శ్రీనివాస్, రఘురాం శర్మ,భూక్యలింగం,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



**నారాయణపేట,జూన్08(సూర్యరేఖ):** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో ఈ నెల 14న నారాయణపేటలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరం సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు.మోహాశిన్ ఏ ఆజం ఫౌండేషన్ మహబూబ్ నగర్ శాఖ శంకర ఐ హాస్పిటల్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14న పట్టణంలోని గ్రీన్ వుడ్ స్కూల్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి కంటి శుక్లాల ఉచిత ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ తరపున అబ్దుల్ రహీం,మహమ్మద్ మునీర్,మహమ్మద్ సాజిద్,సద్రుద్దీన్,చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్ లో పెద్ద ఎత్తున చేపల అమ్మకాలు

**హైదరాబాద్ :** మృగశిర కార్తె సందర్భంగా నగరంలోని అతిపెద్దదైన ముషీరాబాద్ చేపల మార్కెట్లో పెద్ద ఎత్తున చేపల అమ్మకాలు కొనసాగాయి. స్థానికులతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, చిరు వ్యాపారులు పెద్ద ఎత్తున మార్కెట్కు తరలివచ్చి చేపలు కొనుగోలు చేశారు .దీంతో మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము రెండు గంటల నుంచి వ్యాపారాన్ని ప్రారంభించారు. మృగశిర కార్తె సోమవారం రావడం వల్ల అమ్మకాలు కొంత తగ్గాయని స్థానిక గంగపుత్ర సంఘం నాయకుడు జీ. ప్రసాద్ తెలిపారు. కొనుగోలుదారులు మోసపోకుండా తూనికల కొలతల శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులపై కేసులు నమోదు చేశారుపోలీసులు

## అన్నదాతలకు ముఖ్యమంత్రి రేవంత్ శుభాకాంక్షలు

**హైదరాబాద్ :** వానాకాలం వ్యవసాయానికి శ్రీకారం చుట్టే మృగశిర కార్తె ప్రారంభమవుతున్న ఈ శుభ సందర్భంలో అన్నదాతలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయం పండుగగా, తొలకరి పలకరింపు రైతులు, రైతు కూలీల ఇళ్లల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు. వాతావరణ శాఖ, రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచనలను పరిగణలోకి తీసుకుని రైతులు పంటలకు సిద్ధం కావాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో వేగంగా వస్తున్న మార్పులు, కొన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ముందస్తు అంచనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రైతాంగాన్ని కోరారు. కొన్ని పరిమితమైన పంటల సాగుపైన దృష్టి సారించడం వల్ల పప్పుధాన్యాలు, వేరుశనగ, పెసలు, మినుములు, నువ్వులు వంటి పంటలను దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలను అధిగమించడంతో పాటు వరుసగా ఒకే పంటను సాగు చేయడం వల్ల నేల సారం తగ్గి తెగుళ్ల సమస్యలు కూడా పెరుగుతున్నాయని, వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా పంట మార్పిడి వల్ల నేల సారం పెరగడమే కాకుండా దీర్ఘకాలంలో అధిక దిగుబడులు అందించే పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ మృగశిర కార్తె అన్నదాతలకు శుభారంభం కావాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పుష్కలమైన పంటలు పండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# గీతు మోహన్‌దాస్ యాక్షన్ అవతార్.. యశ్ టాక్సిక్ బీటీఎస్ వీడియో అదిరిందంతే



కన్నడ, తెలుగు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి టాక్సిక్ ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ చిత్రంగా వస్తోన్న టాక్సిక్‌కు పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న వారికి అదిరిపోయే వార్తను గ్లింప్స్ రూపంలో అందించారు మేకర్స్.తెలుగు వార్తలు గీతు మోహన్ దాస్‌కు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ డైరెక్టర్‌గా ఆమెలోని యాక్షన్ అవతార్‌ను ప్రేక్షకులకు చూపిస్తూ బీటీఎస్ వీడియోను షేర్ చేశారు. యశ్ అండ్ టీంపై వచ్చే స్టైలిస్ యాక్షన్ ఎపిసోడ్‌ను ఎలా డిజైన్ చేసిందో బీటీఎస్‌వీడియో హింట్ ఇచ్చేస్తుంది. గీతు మోహన్ దాస్ సెట్స్‌లో యాక్షన్ సీన్లను వివరిస్తున్న తీరు టాక్సిక్‌లో యశ్‌లోని నయా స్టైలిష్ అవతార్‌ను చూపించబోతున్నట్టు అర్థమవుతోంది. మొత్తానికి గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేయాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా వీడియో చెబుతోంది. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు.టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఆగస్టు 7న ‘కొరియన్ కనకరాజు’ రిలీజ్? వరుణ్ తేజ్ మూవీపై ఆసక్తి పెంచుతున్న కొత్త అప్‌డేట్స్!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న క్రేజీ ఎంటర్‌టైనర్ ‘కొరియన్ కనకరాజు’పై ప్రేక్షకుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే విడుదలైన టీజర్, ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, ‘కొరియన్ కనకరాజు’ చిత్రాన్ని 2026 ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఈ రిలీజ్ డేట్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా జూన్ మూడో వారంలో ఈ చిత్రానికి సంబంధించిన మరో ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించగా, కొత్త గ్లింప్స్‌తో సినిమాపై మరింత ఆసక్తి పెంచాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన యువ నటి రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజా తరం ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా కామెడీ, యాక్షన్, ఎమోషన్ అంశాల సమ్మేళనంగా సినిమా రూపొందుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.



# చిత్ర పరిశ్రమలో ఇంకా వివక్ష ఉంది.. కాజల్ షాకింగ్ కామెంట్స్

అందం, ఐశ్వర్యం, ఆనందం, ఆసక్తి, ఆకర్షణ, నిరాకరణ, సంతృప్తి, అసంతృప్తి, ఆవేదన అన్నీ కలగలిపిన పరిశ్రమ సినిమా. ఇక్కడ ప్రతిభ, అదృష్టాలను పరీక్షించుకుని ఉన్నంత స్థాయికి చేరుకున్న వారు ఎందరో. తమ కలలను పండించుకోవడానికి నిరంతరం శ్రమిస్తున్నా వారు ఉన్నారు. అదే సమయంలో వివక్ష గొంతెత్తే వారు ఉంటూనే ఉన్నారు. అలాంటి వారిలో ఇప్పుడు కాజల్ అగర్వాల్ చేరారు. లక్ష్మీకల్యాణం అనే తెలుగు చిత్రంతో కథానాయికిగా ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత వరుసగా అవకాశాలను అందుకుంటూ అగ్ర కథానాయిక స్థాయికి చేరారు. కాజల్ బిజీగా ఉన్న తరుణంలోనే పెళ్లి చేసుకుని సంసార జీవితంలోకి ప్రవేశించారు. అలా ఒక బిడ్డకు తల్లి కూడా అయినా ఈ ఉత్తరాది భామ మళ్లీ నటనపై దృష్టి పెట్టారు. కాజల్ తాజాగా నటించిన ది ఇండియా స్టోరీ చిత్రం జూలై 24న తెరపైకి రానుంది. కమలహాసన్‌తో కలిసి నటించిన ఇండియన్--3 చిత్రం విడుదల కావలిసి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కాజల్ సందర్భం వచ్చినప్పుడల్లా గ్లామర్ ను ప్రదర్శిస్తూ అవకాశాల వేటలో పడుతున్నారు. తాజాగా చిత్రపరిశ్రమలో వివక్ష గురించి ఒక ఇంటర్వ్యూలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. పారితోషికం విషయంలో ఆడ, మగ మధ్య వివక్ష లేదని చెప్పలేను కానీ ఈ పరిస్థితి మారాలి. సినిమా ఇప్పుడు కార్పొరేట్‌గా మారిపోతోంది. అయినా ఆడ, మగ మధ్య పారితోషికం విషయంలో వివక్ష కొనసాగుతూనే ఉంది. నాకు దక్షిణాది చిత్ర పరిశ్రమపై ఆసక్తి ఎక్కువ. నాకు అక్కడ లేని సౌకర్యం దక్షిణాది చిత్ర పరిశ్రమలో కలుగుతుందని కాజల్ అగర్వాల్ పేర్కొన్నారు.

# నా ఆలోచనా విధానాన్ని వాళ్లు అర్థం చేసుకోలేదు..

## హాట్ టాపిక్‌గా కంగనా రనౌత్ కామెంట్స్



ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి సినీ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడమంటే చాలా కష్టమని తెలిసిందే. అందులోనా ప్రత్యేకించి సినీ పరిశ్రమలో రాణించాలనుకునే అమ్మాయిలు ఎన్నో కష్టాలను అధిగమిస్తే కానీ సక్సెస్‌ను అందుకోలేరు. అలా సక్సెస్‌ఫుల్‌గా స్టార్‌డమ్ సంపాదించుకోవడమే కాదు రాజకీయాల్లోకి కూడా ఎంట్రీ చట్టసభల్లోకి అడుగుపెట్టింది బాలీవుడ్ భామ కంగనారనౌత్. ఇండస్ట్రీలో ముక్కుసూటితనంతో మొహమాటం లేకుండా ఏ విషయాన్నైనా కుండబద్దలు కొట్టే అతికొద్ది నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది కంగనారనౌత్. ప్రస్తుతం భారత్ భాగ్య విధాత సినిమాలో నటిస్తోంది కంగనా. ఈ మూవీ ట్రైలర్‌కు మంచిస్పందన వస్తోంది. ఈ సందర్భంగా ఓ చిట్ చాట్ సెషన్‌లో తన వ్యక్తిగత జీవిత ప్రయాణం, ప్రొఫెషనల్ జర్నీ, సినిమా గురించి కంగనారనౌత్ పలు విషయాలు షేర్ చేసుకుంది. తన తల్లిదండ్రులు తన ఆలోచన విధానాన్ని అర్థం చేసుకోలేదంటూ కెరీర్ తొలినాళ్లకు సంబంధించిన విషయాన్ని షేర్ చేసుకుంది. తాను ఇండస్ట్రీకి 16, 17 ఏండ్ల వయస్సులో ఎంట్రీ ఇచ్చానని.. ఆ తర్వాత క్వీన్, తను వెడ్స్ మను చిత్రాల్లో మంచి సక్సెస్ అందుకున్నానని చెప్పింది. అయితే తాను మంచి స్టార్‌డమ్ సంపాదించినప్పటికి ఎల్లప్పుడూ తన ఎదుగుదల ఇండస్ట్రీలో తన చుట్టూ ఉన్నవారికి నష్టం కలిగించకూడదని నమ్మానని చెప్పింది కంగనా. తన సక్సెస్‌తోపాటు ఇతరులను కూడా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే కోరిక తనకు ఎప్పుడూ ఉండేదని, ఈ నమ్మకం సిల్వర్ స్క్రీన్‌పై, స్క్రీన్ వెనుక తన నిర్ణయాలను ప్రభావితం చేస్తూనే ఉందని చెప్పుకొచ్చింది కంగనా రనౌత్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# నాగచైతన్య వృషకర్మ నుంచి క్రేజీ న్యూస్.. భారీ మొత్తం పలికిన శాటిలైట్ రైట్స్..!

తండేల్ తర్వాత అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ ‘వృషకర్మ’ . ఈ మూవీకి విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది..వార్తాపత్రిక చందా 2026 డిసెంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. వృషకర్మ శాటిలైట్‌రైట్స్‌ను పాపులర్ టీవీ ఛానల్ జీ తెలుగు దక్కించుకున్నట్టు సమాచారం. జీ తెలుగు భారీ మొత్తానికి వృషకర్మ శాటిలైట్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్.తెలుగు వార్తలు వృషకర్మ లో ‘లాపతా లేడీస్’ ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనుండటంతో.. ఇంతకీ క్రేజీ యాక్టర్‌ను డైరెక్టర్ కార్తీక్ దండు ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై స్టార్ డైరెక్టర్ సుకుమార్ బీవీఎస్‌ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713